తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 29 నవంబర్ 2024 | పేజీలు-18

## వాళ్ల వ్యాఖ్యలపై నేను స్పందించను

- అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తెచ్చుకుంటామని
- హైదరాబాద్ -విజయవాడ 65వ జాతీయ రహదారికి వచ్చే జనవరి చివరిలో టెండర్లు పిలిచి మార్చిలోపు ఆరు లైన్ల రహదారిగా మార్చుతాం
- రూ. 30 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీలను ఆహ్వానించి వారితో శంకుస్థాపన చేయిస్తా

## ఘనంగా రైతు పండగ

### కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ( ప్రజాజ్యోతి ), 27 నవంబర్ 2024**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు అభివృద్ధి ద్యేయంగా చేపట్టిన పథకాలపై అవగాహన కల్పించేందుకు, మరియు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చేందుకు రైతు పండగ పేరిట మూడు రోజుల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు.ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా, గురువారం నాడు ఈ రైతు పండగ స్థానిక సమీకృత కలెక్టరేట్ ఆవరణలో, కలెక్టర్ రాహుల్ రాజ్ చేత లాంఛనంగా ప్రారంభించబడింది.ఈ సందర్భంగా, జిల్లా వ్యవసాయ అధికారి గత సంవత్సర - మిగతా2లో

# నెరవేరిన ఎన్నో ఏళ్ల కల

- తెలంగాణకు కేంద్రం అదిరిపోయే శుభవార్త...
- 55 ఏళ్లుగా ఇక్కడి ప్రజలు, ఉద్యోగులు కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆందోళనలు చేస్తున్నా తెలిసిందే.
- కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ.. ఇక్కడి ప్రజల ఎన్నో ఏళ్ల కల.
- ఏపీ నుంచి విడిపోయాక రైల్వే కనెక్టివిటీ తక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ
- ఖాజీపేటలో రైల్వే తయారీ యూనిట్(ఆర్ ఎం యు) ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం



**వరంగల్**

ఉమ్మడి వరంగల్ వాసులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. విభజన హామీలలో మరో హామీని కేంద్రం ప్రభుత్వం నెరవేర్చింది. ఖాజీపేటలో రైల్వే తయారీ యూనిట్(ఆర్ ఎం యు) ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖాజీపేటలోని వ్యాగన్ ఫ్యాక్టరీని కేంద్ర రైల్వేశాఖ అప్ గ్రేడ్ చేసింది. ఈ మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంకు రైల్వే బోర్డు లేఖ రాసింది. 55 ఏళ్లుగా ఇక్కడి ప్రజలు, ఉద్యోగులు కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆందోళనలు చేస్తున్నా తెలిసిందే. 2014లో ఏపీ విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై కేంద్రం ప్రభుత్వం హామీ ఇచ్చింది. 2023లో వ్యాగన్ తయారీ పరిశ్రమపై ఓ ప్రకటన చేసింది కానీ అమల్లోకి రాలేదు. మరోవైపు దక్షిణ భారతదేశానికి గేట్‌వేగా ఉన్న కాజీపేట జంక్షన్‌ను డివిజన్‌గా చేయాలని పలువురు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ఉత్తర, దక్షిణ ధ్రువాలను కలపడంతో పాటు బొగ్గు రవాణాలో కీలకంగా ఉన్న కాజీపేట జంక్షన్‌ను - మిగతా3లో

## రాజకీయాలకు అతీతంగా హుస్నాబాద్ అభివృద్ధికి కలిసి పని చేద్దాం




- సమస్యల పరిష్కారం దిశగా ముందుకు అడుగులు
- అభివృద్ధి నిరంతర ప్రక్రియ సమన్వయంతో మెదలాలి
- సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని యువత, నిరుద్యోగులు, మహిళలు వినియోగించుకోవాలి
- మున్సిపల్ భవనంకు బొప్పరాజు లక్ష్మీకాంతరావు పేరు పెట్టేలా పాలకవర్గం ఆమోదించాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి):**

రాజకీయాలకు అతీతంగా హుస్నాబాద్ అభివృద్ధికి కలిసి పని చేద్దాం అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ లో నూతన పురపాలక సంఘ భవనాన్ని ప్రారంభించారు. నూతన భవనం ప్రారంభం అనంతరం చైర్మన్ ఆకుల రజిత, కమిషనర్ మల్లికార్జున్ లను చైర్ లో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ - మిగతా2లో

## గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి

**హైదరాబాద్**

విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాలని అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వసతిగృహాల్లో తరచూ ఘటనలు చోటుచేసుకోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. బాధ్యులైన వారిపై వేటు వేయాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అందజేయాలని, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. - మిగతా3లో



# రాజకీయాలకు అతీతంగా హుస్నాబాద్ అభివృద్ధికి కలిసి పని చేద్దాం

-మొదటిపేజీ తరువాయి

నూతన మున్సిపల్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.నేను శాసన సభ్యుడిగా అయినా తరువాత రెండు సార్లు శానిటేషన్ సిబ్బందికి సన్మానం చేసుకున్నాం అన్నారు. ప్రాంత అభివృద్ధికి ప్రారంభకులు బొప్పరాజు లక్ష్మీకాంత రావు లాంటి వారంతా హుస్నాబాద్ అభివృద్ధిలో మంచి పాత్ర పోషించారన్నారు. నేను పార్లమెంటు సభ్యుడుగా ఉన్నప్పుడు హుస్నాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీ ఏర్పడ్డాయన్నారు. మున్సిపల్ పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేసి ప్రారంభించుకున్నం అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యాలయం వేదిక కావాలని,వచ్చే ప్రజలకు మార్గదర్శకంగా అధికారులు వ్యవహరించాలన్నారు. పాత మున్సిపాలిటీ లో పోస్ట్ ఆఫీస్, రిజిస్ట్రేషన్ ఆఫీస్ లను తీసుకురావాలి జిల్లా కలెక్టర్ ఆదేశాల ఇవ్వాలి అన్నారు. మీ అభిప్రాయాలను నా ఆలోచనలను మీ ముందు ఉంచుతాం అన్నారు.బొప్పరాజు లక్ష్మీకాంత రావు పేరు ఈ మున్సిపల్ భవనంకు పెడదాం పాలకవర్గం ఆమోదించాలన్నారు.బొప్పరాజు లక్ష్మీకాంత రావు నివాసాన్ని లైబ్రరీ కి పెట్టుకుందాం ఇటీవల విగ్రహం ప్రారంభ సమయంలో వారి కుటుంబాన్ని అడిగాం అని తెలిపారు.అభివృద్ధి నిరంతర ప్రక్రియ గతంలో పని చేసిన శాసన సభ్యులు, సర్పంచ్ లు పనిచేసిన మున్సిపల్ చైర్మన్ లు, కౌన్సిలర్ లు, అధికారులు సమన్వయంతో నిరంతం పని చేశారన్నారు.నాలుగు జిల్లాలకు కేంద్రంగా హుస్నాబాద్ ఉందని పక్కన కరీంనగర్, హనుమకొండ, సిద్దిపేట జనగాం ఉందని ఇది ప్రధాన కేంద్రంగా మారాలన్నారు.భవిష్యత్ లో టూరిజం, వ్యవసాయం, పరిశ్రమలు, ఉపాధి, వైద్యం ఇలా అన్నిట్లో ముందించి ఇతర ప్రాంతాల వారు కూడా ఇక్కడికి వచ్చేలా అభివృద్ధి జరగాలన్నారు. భవిష్యత్ లో ఏ ఫంక్షన్ హాల్ లో ఫంక్షన్ జరిగిన హుస్నాబాద్ మున్సిపాలిటీ నుండి స్టీల్ బ్యాంక్ నుండి ఇచ్చేలా కార్యాచరణ ఏర్పాటు చేయాలి తెలిపారు. హుస్నాబాద్ లో ఏ ఫంక్షన్ అయినా ఏ హోటల్ లో అయినా ప్లాస్టిక్ ఉండకూడదని ఈ కార్యాచరణ ఈరోజు నుండే ప్రారంభించుకోవాలన్నారు.హుస్నాబాద్ సుందరీకరణ, మౌళిక వసతులు, హుస్నాబాద్ సమగ్ర డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటు చేస్తం దానికి నిధులు తీసుకొస్తాం అన్నారు. హుస్నాబాద్ ప్రధాన రహదారి లో



షాప్ లోకి నీళ్లు పోయే పరిస్థితి ఉండేదని ఉన్నతాధికారులను తీసుకొచ్చి అలాంటి పరిస్థితి రాకుండా కార్యాచరణ ప్రారంభించాం అన్నారు. నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడాలని సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని తీసుకొచ్చాం దానిని అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. హుస్నాబాద్ లో హుస్నాబాద్ 150 పడకల ఆసుపత్రి వచ్చిందని మొత్తం 250 పడకల తో వైద్యరంగంలో ముందుడాలన్నారు. డిగ్రీ కాలేజీలో పీజీ కోర్సులు ఉండేలా ప్లాన్ చేస్తున్నాం అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడాలి పశు సంపద, మత్స్య సంపద, కుల వృత్తులు ప్రోత్సహించేలా కార్యాచరణ రూపొందిస్తున్నాం అని వెల్లడించారు. సోషల్ వెల్ఫేర్, గురుకుల స్కూల్ లలో విద్యార్థులకు మెస్ ఛార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచిందన్నారు.ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు, నియామకాలు చేపట్టిందన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఇంకా జరుగుతున్నాయన్నారు.ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు.హుస్నాబాద్ ప్రాంతంలో అన్ని సమస్యలు పరిష్కారం చేయాలనే దిశగా ముందుకు పోతున్నాం మార్కెట్ కమిటీ చైర్మన్, టెంపుల్ చైర్మన్ లు రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల్లో భాగస్వామ్యం కావాలన్నారు.అధికారులు హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో మరింత భాగస్వామ్యం కావాలి, నూతన భవనం ప్రారంభోత్సవం సందర్భంగా పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోసం 20 మంది కౌన్సిలర్ లకి



50 లక్షల చొప్పున పనులు ఇచ్చాం నియోజవర్గ అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాం అన్నారు.హుస్నాబాద్ ను క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుకోవాలి: జిల్లా కలెక్టర్ మను చౌదరి ఎక్కడపడితే అక్కడ చెత్త వేయద్దు ఆ ఆలోచన విధానం మారాలని హుస్నాబాద్ ను క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. నూతన పురపాలక సంఘా ప్రారంభోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన భవనంలోనే అన్ని ఉన్నాయని మీటింగ్ హల్ ఉందన్నారు. ఏ సమావేశాలు పెట్టుకోవాలన్న చాలా బాగుందని దానిని వినియోగించుకోవాలన్నారు.హుస్నాబాద్ మున్సిపాలిటీ అయిన తరువాత చాలా అభివృద్ధి జరిగిందన్నారు. నాలల నిర్మాణం, రోడ్లు, ఎల్లమ్మ బండ్ అభివృద్ధి బాగా జరుగుతుందని తెలిపారు. మనం మారాలి మనల్ని చూసి మన పిల్లలు మారాలన్నారు.హుస్నాబాద్ మున్సిపాలిటీ నీ మోడల్ మున్సిపాలిటీ గా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్, వైస్ చైర్మన్ అయిలేని అనిత, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, సింగిల్ విండ చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు డాక్టర్ అక్క శ్రీనివాస్ , సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ తో పాటు సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు పండగ

-మొదటిపేజీ తరువాయి

కాలంలో రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల వివరాలను రైతులకు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా రైతాంగం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలను వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సమన్వయంతో విజయ వంతంగా అమలు చేయడం జరిగింది అని తెలిపారు. మెదక్ జిల్లా రైతు సంక్షేమ పథకాల విజయాల గురించి వివరించారు. రైతు భరోసా పథకం సంవత్సరం 2023-24: 263,933 రైతులకు194.54కోట్లు

రుణ మాఫీ పథకం మొత్తం: 82,294 రైతులకు ?604.21 కోట్లు మాఫీ. 2వ విడత (?1 లక్ష నుండి ?1.5 లక్ష వరకు): 21,618 రైతులకు ?204.40 కోట్లు. రైతు బీమా పథకం 2023 డిసెంబర్ - 2024 నవంబర్: 1,029 రైతు కుటుంబాలకు ?54 కోట్లు చెల్లింపు. 4. పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ (2024)మొత్తం పంపిణీ: 5,599 క్వింటాల్స్, 60% రాయితీపై. జీలుగ: 4,017 క్వింటాల్స్. జనుము: 1,582 క్వింటాల్స్.

మొత్తం సబ్సిడీ నగదు: 3,10,08,966. లబ్ధిదారులు: 11,027 రైతులు.పంట నష్ట పరిహారం 2024: 957 2, 714.17 25 71,44,250 (10 ?10,000 ). వరి సన్నధాన్యం కొనుగోలు వానాకాలం 2024: 307 మంది రైతులకు ?3,69,75,232 మద్దతు ధర o ?79,68,800 బోనస్ చెల్లింపు.ఈ పండగ సందర్భంగా గౌరవ కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ , మెదక్ జిల్లాలోని రైతాంగం సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, ఈ పథకాలు రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తాయని, వాటి అమలులో జిల్లా వ్యవసాయ శాఖ పాటించిన కృషిని ప్రశంసించారు. ఈ విజయాలు రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల అంకిత భావంతో, మరియు వారి సంక్షేమానికి చేసిన కృషిని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. రైతుల అభివృద్ధి అందరి బాధ్యతగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ మరియు జిల్లా ఉద్యాన శాఖ అధికారిప్రతాప్ సింగ్, జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ సురేష్ జిల్లా గ్రామీణ



అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ కరుణాకర్ పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 28 (ప్రజా జ్యోతి):



మఖ్తల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక పూలే చౌరస్తా నందు ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి కార్యక్రమంలో హాజరైన వివిధ ప్రజాసంఘాల,రాజకీయ పార్టీల నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఆ తర్వాత కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు జీవిత చరమాంకం వరకు కృషి చేసిన మహనీయుడు అని,1873 సెప్టెంబరు 24న, పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసిన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పని చేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాలకు చెందిన ప్రజలను కలుపుకున్నాడు. తన భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడని పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడని మరియు విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా పూలే అని కొనియడడం జరిగింది.సత్యశోధక సమాజం తరపున ప్రారంభించిన 'దీనబంధు' వారపత్రికలో రైతులు, కార్మికుల సమస్యలు, బాధలు వివరించేవాడని తెలిపారు. 1848లో జరిగిన తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో పూలే, బిసి 'మాలి' కులానికి చెందిన వాడవడం వల్ల కులవివక్షకు గురయ్యాడు. ఆ క్షణం నుండి కుల వివక్షపెట్ట పోరాడాలని నిశ్చయించుకున్నాడనీ, బ్రాహ్మణాధిపత్యాన్ని వ్యతిరేకించ వలసినదిగా సామాన్యుల్ని ప్రోత్స హించాడు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని భావించి వారికోసం దేశంలో మొట్ట మొదటిసారిగా బాలికల పాఠశాలలను ఏర్పాటు చేయడమైతేనేమి వితంతు మహిళలకు పునర్వివాహాలు చేయడమైతేనేమి గర్భిణీ స్త్రీల కోసం మొట్టమొదటిసారిగా బాలహత్య ప్రతిబంధ గృహాలను ఏర్పాటు చేసి వారిని చేరదీయడమైతేనేమి ఇలా సమాజంలో మానవులు సమానత్వంగా బతకాలని మానవ హక్కుల కోసం కొట్లాడిన గొప్ప సాంఘిక సంస్కర్త అని ఆయన ఆశ సాధనలో మనమందరం నడవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఎరుకలి హక్కుల పోరాట నాయకుడు వెంకటాయ్య, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు పొల్లప్ప,దత్తాత్రేయ అడ్వకేట్ ఉ,ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు జీర్లల్ నాగేష్, బి.సి.ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు గౌడ్, కోశాధికారి రంగప్ప యాదవ్, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్,బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి కృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి రవికుమార్, కోశాధికారి త్రిమూర్తి, మహాత్మ జ్యోతిబాపూలే సంఘ అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్, బెడ బుడగ జంగాల ప్రధాన కార్యదర్శి కళ్యాణం రాజు, టీవీవి రాష్ట్ర మాజీ అధ్యక్షులు మద్దిలేటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి నారాయణ, కట్ట వెంకటేష్,కర్రెమ్ కృష్ణ, కర్రెమ్ లింగన్న,ఆర్.టి.ఐ నాయకులు మహాత్మ జ్యోతిబాపూలే కోల్బూర్ సంఘ కెవి నరసింహ, గోలపల్లి నారాయణ, రవికుమార్, ఎమ్మార్పీఎస్ లక్ష్మణ్, అంబేద్కర్ యువజన సంఘం క్రియాశీలక సభ్యులు శ్రీహరి, తేజ వర్ధన్, అక్షయ్ కుమార్ తేజ, సురేష్, అనిల్, రాంచందర్, దత్తాత్రేయ, రవికుమార్, జగ్గలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ పోటీలకు గీతం కబడ్డీ జట్టు

**-అంతర్ విశ్వవిద్యాలయ 'కబడ్డీ మహిళా ఛాంపియన్ షిప్ 2024-25'కు పోటీ**



పటాన్ చెరు/ప్రజాజ్యోతి

ప్రతిష్టాత్మకమైన దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయ 'కబడ్డీ మహిళా ఛాంపియన్ షిప్ 2024-25'లో గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం బాలికల జట్టు ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు క్రీడల డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నారాయణరావు చౌదరి తెలిపారు, ఈ ఛాంపియన్ షిప్ తమిళనాడులోని కరైకుడిలోని అలగప్ప విశ్వవిద్యాలయంలో నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ పోటీలను భారతీయ విశ్వ విద్యాలయాల అసోసియేషన్, అలగప్ప విశ్వ విద్యాలయంలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. గీతం కబడ్డీ జట్టు విశాఖపట్నం, హైదరాబాదు, బెంగళూరులో ఉన్న మూడు ప్రాంగణాల నుంచి వచ్చిన ప్రతిభా వంతులైన అథ్లెట్ల యొక్క శక్తివంత మైన సమష్టి శక్తిగా డాక్టర్ నారాయణ రావు అభివర్ణి ంచారు. కఠినమైన ఎంపిక ప్రక్రియను అనుసరించి, జట్టు సభ్యులు తమ నైపుణ్యాలను, పోటీతత్వాన్ని ప్రాంతీయ వేదికపై ప్రదర్శిం చడానికి ఎంపిక చేశామన్నారు. విద్యార్థుల లో క్రీడలు, శారీరక ధారుఢ్యాన్ని ప్రోత్సహిం చడంలో గీతం నిబద్ధతకు ఇది నిదర్శనమని ఆయన అన్నారు.

## 44 వ సారి రక్తదానం చేసిన యెన్నెపల్లి ముదిగొండ ప్రభాకర్ యాదవ్

మొయినాబాద్ నవంబర్ 28 (ప్రజా జ్యోతి)



మొయినాబాద్ మండల పరిధిలోని యెన్నెపల్లి గ్రామానికి చెందిన బిజెపి యెన్నెపల్లి గ్రామ అధ్యక్షులు ముది గొండ ప్రభాకర్ యాదవ్. గురువారం పంజా గుట్ట నిమ్స్ హాస్పిటల్ యెన్నె పల్లి గ్రామానికి చెందిన పెద్దేంటి రవి కూతురు తనుశ్రీ కి హిమో గ్లోబిన్ తక్కువ ఉండడం తో o+ve రక్తం అత్యవ సరం ఉండడం తో ప్రభాకర్ యాదవ్ ముందు కొచ్చి ఇవ్వడం జరిగింది. ప్రభాకర్ యాదవ్ ఇలా రక్తదానం చేయడం 44వ సారి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ... నేను చేసే చిన్నపాటి సేవా కార్యక్రమానికి నాకు సహకరిస్తున్న ప్రతి ఒక్క నాయకులకు యువకులకు అందరికీ పేరు పేరునా నా హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నేను చేసే ఈ చిన్నపాటి సేవకు ఆ భగవంతుడు నాకు ఇప్పటివరకు ఏలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా చూస్తున్న శ్రీరామ భగవాన్ ని ఆశీర్వాదం నాపై ఉంచి ఎల్లప్పుడూ నాకు తోడుగా ఉంటున్న ఆ భగవంతునికి పాదాభివందనం. ఇలాగే నాకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఉంటే నా నా జీవితం ఉన్నంతకాలం ఈ ఒక్క రక్తదానం కొనసాగిస్తానని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్న యెన్నెపల్లి ముదిగొండ ప్రభాకర్ యాదవ్.

# అసెంబ్లీ సమావేశాల్లోగా హాస్పిటల్ కార్మికుల జీతాలు పెంచాలి

**- లేదంటే రాష్ట్ర వ్యాప్త సమ్మె సీఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్**

జహీరాబాద్, నవంబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్ )





రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు తక్షణమే, అసెంబ్లీ సమావేశాలలోగా ప్రభుత్వ నిర్ణయం తీసుకొని వేతనాలు పెంచాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులు సమ్మె చేయడం జరుగుతుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు. గురువారం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిఐటియు జెండాను ఆవిష్కరించిన సందర్భంగా జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పూర్తిగా విస్మరించి పట్టించు కోకుండా వదిలేయడం సరైన పద్ధతి కాదని తక్షణమే కనీస వేతనం 26,000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ ని సక్రమమైన పద్ధతిలో జమ చేయాలని సమస్యలు పరిష్క రించాలని కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి పెర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వస్తున్న వేతనం లోంచి కూడా కాంట్రాక్టర్లు వేల రూపాయలు కాజేస్తున్నా చర్యలు తీసు కోకుండా చూస్తూ ఉండటం సరైన పద్ధతి కాదని తక్షణమే కాం ట్రాక్టర్ల పై చర్యలు తీసు కోవా లని అన్నారు. కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య పోరా టాల తోనే సమస్యలు పరిష్కారం అవు తాయని, గతంలో కూడా వేతనాలు పోరాడి తేనే పెరిగా యని, పెంచు కున్న చరిత్ర ఉందని, భవిష్యత్తు లోనూ పోరా టాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ మహి, యూనియన్ (సీఐటీయు) ప్రధాన కార్యదర్శి ఎలీషా నాయకులు పవన్ ముస్తఫా అఖిల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి పోటీలో జిల్లా ప్రథమ స్థానంలో వివేకానంద పాఠశాల విద్యార్థులు

రామాయంపేట ప్రజా జ్యోతి నవంబర్ 28



మెదక్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ పరిజ్ఞానంనకు సంబందించిన జిల్లా స్థాయి చెకుముకి పోటీలలో రామాయంపేటకు చెందిన వివేకానంద విద్యాలయం విద్యార్థులు ఆర్.విష్ణు (10వ తరగతి), బి.సిరివదన (9వ తరగతి), డి.సారిక (8వ తరగతి) లు ప్రథమ స్థానంలో నిలిచారు. వీరు డిసెంబర్ నెలలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో మెదక్ జిల్లా తరపున పాల్గొననున్నారు. ఈ సందర్భంగా డీఈవో రాధా కిషన్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.రామ్ కుమార్, గైడ్ టీచర్ రాంప్రసాద్ లు విద్యార్థులను అభినందించారు.

# నేల రాలుతున్న తెల్ల బంగారం

**జహీరాబాద్, నవంబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్ )**

రైతు బతుకు ఆగమవుతుంది పత్తి రైతు బతుకు మరి దారుణంగా ఉంది. పత్తిని అమ్మబోతే అడవి, పత్తి తెంపబోతే కొరివిలాగా తయారైంది. అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోగా చేతికొచ్చిన పత్తిని తెంపేందుకు కూలీలు దొరకక అయోమయా నికి గురవుతున్నారు. ఉన్న పత్తి నేల రాలుతోంది. గ్రామాల్లో కూలీలకు కిలో రూ.15 ఇస్తామన్న కూలీలు దొరకడం కష్టతరమవుతుంది. గురువారం ఝరా సంగం మండలంలోని మేదపల్లి, ఈదుల పల్లి, గినియార్ పల్లి, దేవరంపల్లి, ప్యారవరం క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లగా గ్రామాలలో కూలీలు దొరకక పత్తి పొలాల్లోనే ఉండి పోయింది. ఉన్న కొంత పత్తి సైతం నేల రాలుతోంది. పంట చేతికొచ్చే సమయానికి భారీ వర్షాలు కురవడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది. వర్షాలు సమృద్ధిగా కురిసి నప్పటికీ పంట కోత సమయంలో పక్షం రోజులు భారీ వర్షాలు కురిశాయి. పత్తి పంట ఎకరాకు సుమారుగా 8 క్వింటాలు దిగుబడి వస్తుందని రైతులు ఆశించారు. కానీ ఎకరాకు మూడు లేదా నాలుగు క్వింటాలు మాత్రమే దిగుబడి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి వర్షానికి తడిసి



ఎండలకు ఎండి బరువు బరువు తగ్గింది. పత్తి బరువు రాక కోతకు కూలీలు దొరకడం లేదు. పత్తి ధర లేకపోవడంతో తీసిన పత్తిని రైతులు నిల్వ ఉంచడం పలు గ్రామాల్లో కనిపించింది. పత్తికి రక్షణగా రైతులు చలికి లెక్క చేయకుండా అక్కడే నిద్రిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 6.96 లక్షల ఎకరాలు వివిధ పంటలు సాగులో ఉంది. అందులో జహీరాబాద్ డివిజన్ పరిధిలో 62 వేల ఎకరాల్లో పత్తి సాగు ఉండగా ఝరాసంగం మండల వ్యాప్తంగా 25,450 వేల ఎకరాలలో సాగు చేశారు.

# బడుగు బలహీన వర్గాల మహాత్ముడు పూలే

**– పేటలో ఘనంగా నివాళులర్పించిన అన్ని పార్టీల ప్రజా సంఘాల నాయకులు**

**రామాయంపేట ప్రజా జ్యోతి నవంబర్ 28**

మహాత్మ జ్యోతిబాపూలే134 వ వర్ధంతి కార్యక్రమం ను రామయంపేట పట్టణంలో నాయకులు, ప్రజల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం పోచ మ్మల అశ్విని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పేట నాయకులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే మొట్టమొదటి సంఘ సంస్కర్త అని, ఈ మహాత్ములు లేకపోయి ఉంటే ఈరోజు బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇంతటి ప్రాముఖ్యత దక్కేది కాదని అన్నారు.పూలే దంపతులు గొప్ప సంఘ సంస్కర్తలు అని అన్నారు .అలాగే ఈ మహాత్ములు పంచిన జ్ఞానమును పునికి పుచ్చుకొని ఇక్కడి ప్రాంత ప్రజలకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ



కార్యక్రమంలో పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు, అలాగే బిసి, ఎస్సీ సంఘాల నాయకులు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాసిరకం సి సి రోడ్లను నిర్మించడం బాధాకరం ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి సర్కిల్,చందానగర్ సర్కిల్ పరిధిలోని పలు డివిజన్ల లో కాలనీ లలో చేపట్టిన నాసిరకంతో సిసి రోడ్లను నిర్మించిన విషయమై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ క్వాలిటీ విభాగం అధికారులు ఎస్ ఈ అశోక్ రెడ్డి, ఈ ఈ ఇందిరా బాయ్, శేరిలింగంపల్లి డి ఈ వినయ్ దత్, చందానగర్ డి ఈ రమేష్ తో వివేకానంద నగర్ లోని కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిపిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...శేరిలింగంపల్లి సర్కిల్ చందానగర్ సర్కిల్ పరిధిలోని పలు డివిజన్ల లో పలు కాలనీ లలో చేపట్టిన నాసిరకంతో సిసి రోడ్లను నిర్మించడం చాలా బాధాకరం , నాసిరకం ,నాణ్యత ప్రమాణాలు పాటించక రోడ్లు నిర్మించడం , కొత్తగా నిర్మించిన రోడ్లు నాసిరకం పనుల వలన 6 నెలల లోపే దెబ్బతినడం పట్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు అని , ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది అని పిఏసి చైర్మన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని, బ్లాక్ లిస్ట్ లో పెట్టి అట్టి వారికి మళ్ళీ పనులు అప్పగించకూడదని, ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు అని పిఏసి చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు.అధికారుల పర్యవేక్షణ లోపించడం వలన ఇటువంటి పరిస్థితులు నెలకొన్నాయి అని , అధికారులు తీరు మార్చుకోవాలని, మౌలిక వసతులు కల్పించే క్రమంలో అధికారులు పర్యవేక్షణ



తప్పనిసరిగా ఉండలని ఇటువంటి పనులు మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు.కాంట్రాక్టర్లు జిహెచ్ఎంసి యొక్క మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులలో నాణ్యతను నిర్వహించకపోవడాన్ని జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ సిబ్బంది పర్యవేక్షణలో జీహెచ్ఎంసీ చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనులను సమీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని. జిహెచ్ఎంసి సంప్రదింపులు చేపట్టిన నాసిరకం పనుల్లో వాస్తవాలను చర్చించడం నాకు బాధాకరం.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం క్వాలిటీ విభాగం అధికారులు ఎస్ ఈ అశోక్ రెడ్డి, ఈ ఈ ఇందిరా బాయ్, శేరిలింగంపల్లి డి ఈ వినయ్ దత్ , చందానగర్ డి ఈ రమేష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడితో శబరికి పయనమైన అయ్యప్ప స్వాములు...

**కూకట్ పల్లి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి) :**



మండలం పాటు కఠిన నియమాలతో అయ్యప్ప దీక్షను పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు మణికంఠుని దర్శనం కోసం శబరి యాత్రకు బయలుదేరారు. కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని అయ్యప్ప స్వామి ఆలయంలో శబరిమల యాత్రకు బయలుదేరే అయ్యప్ప స్వాములు ముందుగా అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు యోగేశ్వర శర్మ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలాధారణ దీక్ష స్వాములకు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఇరుముడి కట్టుకున్న మలాదారణ దీక్ష స్వాములు గురు స్వామి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సన్నిధానం స్వాములు శ్రీధర్ గురుస్వామి, శ్రీకాంత్ గద స్వామి, కన్నె స్వాములు మల్లేష్ స్వామి, అనిల్ కుమార్ స్వామి లు అయ్యప్ప శబరి యాత్రకు బయలుదేరారు. అనంతరం ఇరుముడిని తలపై పెట్టి యాత్రను ప్రారంభించారు. ఇరుముడిని తలపై పెట్టుకున్న స్వాములు స్వామి శరణాలు చేస్తూ... ముందుకుసాగారు. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఇరుముడి కార్యక్రమానికి హాజరై అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు. అనంతరం వీరికి భక్తులు,మహిళలు, బంధువులు మంగళహారతులతో ఘనంగా సాగనంపారు.

## బీరం ఇంద్రారెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పట్నం మహేందర్ రెడ్డి..



**కూకట్ పల్లి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని నరేన్ గార్డెన్ లో బీరం ఇంద్రారెడ్డి కుమార్తె వివాహానికి ఎమ్మెల్సీ, మండలి చీఫ్ విప్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంటెస్ట్ ఎమ్మెల్యే బి.సంజీవరావు, గ్రేటర్ హైదరాబాద్ మాజీ సంయుక్త కార్యదర్శి ఎర్రవల్లి అశోక్ చారి, మేకల మైకెల్, లక్ష్మీనారాయణ, రాజా ముదిరాజ్, కొమ్ము బాబురావు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ తలపెట్టిన దీక్షా దివస్ విజయవంతం చేయాలి...

**కూకట్ పల్లి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ తెచ్చుడో కేసీఆర్ చచ్చుడో అనే నినాదంతో మొదలైన తెలంగాణ ఉద్యమం 29 నవంబర్ 2009న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి 9 డిసెంబర్ 2009 రోజున తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్ర నాలుగు కోట్ల ప్రజల కలల కోసం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో దేశంలోనే ప్రగతి పథంలో భారతదేశంలో అగ్రగామిగా నిలిపి చరిత్రలో నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు కలిసి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం దుండిగల్ నందు దీక్షా దివస్ వేడుకలను జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. కాబట్టి దీక్షా దివస్ కార్యక్రమంలో అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా కోరారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- చేవెళ్లలో కళ్యాణ లక్ష్మి సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- సీఎం సహాయనిది చెక్కుల పంపిణీలో చేవెళ్ల నియోజకవర్గం టాప్

చేవెళ్ల నవంబర్ 28(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిది చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ .నియోజకవర్గంలో మొత్తం 66 మంది లబ్ధిదారులకు 28 లక్షల 61 వేల 7 వందల రూపాయల సహాయనిది చెక్కులు, 44 మంది లబ్ధిదారులకు 44 లక్షల 5 వందల 4 రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అంద జేశామన్నారు. రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబానికి మేలు చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు.చేవెళ్ల నియోజకవర్గంలో ఎవరెవరో చెక్కులు పంపిణీ చేస్తారని ఆందోళన చెందవద్దన్నారు. క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధికి సంబంధించిన ఆసుపత్రి పేపర్లు తీసుకువచ్చి ఆన్లైన్ దరఖాస్తు చేయించుకోవాలని సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటారన్నారు. లబ్ధిదారులకు ప్రతి నెల చెక్కులు అందజేస్తున్నామన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.



సహాయ నిధి లబ్ధిదారులకు ఏదైనా ఇబ్బంది కలిగితే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీలో నియోజకవర్గం టాప్ లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ చింపుల సత్యనారాయణ, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ వైస్ చైర్మన్ బేగరి రాములు, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, శంకర్పల్లి మాజీ ఎంపీపీ గోపాల్ రెడ్డి, సాత ప్రవీణ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు పాండు యాదవ్, ఓబీసీ మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణపురం నరేందర్, సత్తయ్య, జనార్దన్, మాజీ సర్పంచ్ పొడుగు శ్రీనివాస్, నవాబ్ పేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా సింగ్ నాయక్ మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల హక్కులు, విద్యా అవకాశాన్ని కల్పించిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి జ్యోతీరావు పూలే

-టీపీవైఫ్ రాష్ట్ర అధ్యక్షులు నగేష్ సతీష్ కుమార్,మట్టే ప్రసన్న కుమార్...



బాలానగర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ (టీపీవైఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో మహాత్మ జ్యోతీ రావు పూలే వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ మేరకు ముఖ్య సలహాదారులు జగన్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నగేష్ సతీష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్ మాట్లాడుతూ పూలే తన జీవిత కాలమంతా మనువాద, ఆధిపత్య భావజాలానికి వ్యతిరేఖంగా పోరాడిన గొప్ప సామాజిక విప్లవకారుడని కొనియాడారు. దేశంలో మొట్ట మొదటగా శూద్రుల కోసం పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను, జ్ఞానాన్ని అందించారని తెలిపారు. నేటి యువత పూలే అడుగుజాడల్లో నడవాలని వారి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లాడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి నర్సింగ్ రావు (చిట్టి) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అభిలాష్, బాలానగర్ డివిజన్ అధ్యక్షులు వడ్ల విక్రమ్, టీపీవైఎఫ్ నాయకులు శ్రీమాన్, సుదర్శన్, నరసింహ, దివాకర్, చందు, రవి, తదితరులు ఘనంగా నివాళులర్పించారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడంతో ప్రజల హర్షం...

- ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా....
- పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ...



కూకట్ పల్లి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్యే గాంధీ పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గురువారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ మేరకు రెండు రోజుల్లోనే సుమారు 160 మందికి చెక్కుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ వివిధ కాలనీలలో సిసి రోడ్లు, బిటి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని ఎమ్మెల్యే తెలిపారు. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లి ప్రజలకు ఎమ్మెల్యే ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్న మహా నాయకుడు ఉండడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి, ఎండి ఇబ్రహీం, కాశీనాథ్ యాదవ్, శాస్త్రి కుమారు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రేశం బీసీ గురుకుల బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ వల్లూరు క్రాంతి





-పాఠశాలలో అవసరమైన మరమ్మతులు వెంటనే చెప్పటాలని ఆదేశం

-ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడి

-సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పనకు కృషి

సంగారెడ్డి , నవంబర్ 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బిసి బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కిచెన్ షెడ్డు డైనింగ్ హాలు, స్టోర్ రూమ్, మూత్రశాలలు,మరుగుదొడ్లను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కలెక్టర్ అధికారుల ఆదేశించారు. మరుగుదొడ్లు కిటికీలు డోర్ లకు అవసరమైన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ పాఠశాల ప్రిన్సిపల్ ఆదేశించారు. భవనం యజమానితో మాట్లాడి పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. జిల్లాలోని అన్ని కస్తూరిబా పాఠశాలలో సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు తాసిల్దారులు ఎంఈవోలు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకత నిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనమందేలే చూడడంతో



పాటు పాఠశాల ల్లో మౌలిక వసతుల మెరుగు కోసం చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు వారి స్థాయిలో జరిగే మరమత్తు పనులను ఆయా భవనాల యజ మానులతో మాట్లాడి వెంటనే చేపట్టాలని ఆదేశించి నట్లు తెలిపారు. విద్యార్థులకు మేలు ప్రకారం నాణ్యమైన భోజనం అందాల చూడాలని ఎక్స్పైరీ డేట్ దాటిన వస్తువులు వాడ కూడదు అని సూచించారు. వసతి గృహాలకు గురుకుల పాఠశాల లకు సరఫరా చేసే బియ్యం నాణ్యతతో ఉండేలా పౌరస రఫరాల శాఖ అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి ఒ కిరణ్ కుమార్, తహసిల్దార్ రాంబాబు, వసతి గృహ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు పండుగ కు రైతుల తరలింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**-జిల్లా నుండి 17 ఆర్టీసీ బస్సుల ద్వారా 850 మంది రైతుల తరలింపు కు ఏర్పాట్లు**

**సంగారెడ్డి, నవంబర్ 28, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ప్రజా పాలన వియోత్సవాలలో భాగంగా ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లా, భూత్పూర్ మండలం అమిస్తాపూర్ శివారులో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతుబంధు కార్యక్రమానికి జిల్లా నుండి 850 మంది రైతుల తరలింపు కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు మూడు రోజులపాటు వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాలలో వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం కోసం ప్రదర్శనలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో వస్తున్న అదునాతన పద్ధతులు యాంత్రి కరణ, నూతన వంగడాలు, లపై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ విశ్వ విద్యాలయాల శాస్త్రవేత్తలు ప్రైవేటు సంస్థల సిబ్బంది ప్రొఫెసర్లు ఆదర్శ రైతులు ఈ కార్యక్రమంలో రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. 28వ తేదీన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లు రైతు బంధు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లాలోని 15 మండలాల నుండి 17 ఆర్టిసి బస్సుల ద్వారా 850 మంది రైతులు తీసుకువెళ్లి ఉన్నట్లు తెలిపారు ఈ రైతులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

## కుల వివక్ష అంటరానితనం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే

**- హెచ్ఏఎల్ లో కార్మికుల ఘన నివాళి**

**బాలానగర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని హిందుస్థాన్ ఏరోనాటికల్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) పరిశ్రమలో మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని హెచ్.ఎ.ల్ పరిశ్రమలలో హెచ్ఏఎల్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్ఏఎల్ డీజీమ్ హెచ్.ఆర్ సూర్య కుమార్ రౌట్ విచ్చేసి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుల వివక్ష అంటరానితనం అలుపెరుగని పోరాటం చేసి మహిళలు, బడుగు, బలహీనవర్గాలకు హక్కులు, విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ప్రధానంగా అంటరాని తనం, స్త్రీలకు విద్య అవసరమని 18వ శతాబ్దంలోనే గ్రహించి దాని కోసం తన కుటుంబంతో సహా కృషి చేసిన మహనీయుడని, నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే కు ఘన నివాళి. పూలే నేటి యువతకు ఆదర్శంగా తీసుకుని నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ ప్రహ్లాద్ సత్యనారాయణ, ఓబీసీ లైసన్ ఆఫీసర్ శ్రీహరి, ఓబీసీ రాష్ట్ర నాయకులు జయేందర్ గౌడ్, గుర్తింపు యూనియన్ గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్, ప్రధాన



కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, రాంచందర్, నాగార్జున, బి. యం.యస్ ప్రదాన కార్యదర్శి వెంగళరావు, శ్రీధర్, శ్రీనునాయక్, ఓబీసీ అధ్యక్షులు రవికుమార్ ముదిరాజ్, ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు కిషన్ నాయక్, మధు, పద్మావతి, చలం, శంకర్ బాబు, క్రాంతికుమార్, నాగరాజు, రెహ్మాన్, షకూర్, భూపాల్, ఆంజనేయులు, మహేందర్, సురేష్, కృష్ణాబాబు, జనార్దన్, నాగేశ్వర్రావు, రవీందర్, భోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగు నింపిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతి రావు పూలే.సిఐటియు

**కుత్బుల్లాపూర్ నవంబర్ 28(ప్రజా జ్యోతి )**



కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ బడుగులకు విద్య నేర్పిన ఆశ జ్యోతి అణగారిన వర్గాల అక్షర దీపం మహాత్మ జ్యోతిరావు పూలే అని సిఐటి యు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా షాపూర్ నగర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ దేశంలో బ్రాహ్మణ మనుస్మృతి స్త్రీలను దళితులను బహుజనులను బానిసలుగా చేసి అక్షరానికి ఆస్తికి దూరం చేసి అనేక వివక్షలకు గురిచేసిన మనువాదంపై తిరుగుబాటు చేసి ప్రకృతిలో సగభాగమైన స్త్రీని బానిసగాచేసి ఆ బానిసత్వం నుండి విముక్తికై ఈ దేశంలో స్త్రీకి చదువు నేర్పాలని అది తన ఇంటి నుండే ప్రారంభం కావాలని మొదటగా తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పి ఆమె ద్వారా అన్ని వర్గాల స్త్రీలకు చదువు చెప్పాలని అగ్రవర్ణాల నుండి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎంచుకున్న మార్గాన్ని వదల లేదని అన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే చూపిన మార్గాన్ని ముందుకు తీసుకుపోవడానికి మనువాదానికి మనుస్మృతికి వ్యతిరేకంగా పోరాడటమే జ్యోతిరావు పూలే కు నిజమైన నివాళి అన్నారు కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ దేవదానం మండల ఉపాధ్యక్షులు పసుల అంజయ్య, శ్రీనివాస్ గోపాల్, సిద్దు, వజీర్ షఫీ, జావేద్, తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ కు ప్రముఖుల సన్మానం



**ముషీరాబాద్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి) :**

ఇటీవల అమెరికా నుండి నార్త్ యూనివర్సిటీ ఆఫ్ ఎక్సెస్ నుండి అవార్డు సన్మానం పొందటంతో పాటు నాలుగు దశాబ్దాలుగా నిర్విరామంగా సమస్యల కార్యక్రమాలు నిరంతరం పాటుపడుతున్న తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ను బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ కౌన్సిలర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొ. బాల్ కిష్టారెడ్డి, న్యాయమూర్తులు జస్టిస్ డాక్టర్ జి.చంద్రయ్య, జస్టిస్ పిఎస్.నారాయణ, డా.రవితేజ, డా.మేజర్ డిజె.సుధా, హైకోర్టు మాజీ ప్రభుత్వ లీడర్ ప్రముఖ న్యాయవాది డిఎల్.పాండు లు శాలువా, జ్ఞాపిక మెమొంటుతో ఘనంగా సన్మానించి అభినందించారు.

## భారతీయ వంటల పునరుజ్జీవమే తిపాయ్ లక్ష్యం



**ముషీరాబాద్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి) :**

సాంప్రదాయ భారతీయ వంటల రుచులను పునరుజ్జీవింప జేయాలనే లక్ష్యంతో పర్యావరణ స్పృహతో కూడిన విలాసానికి తలాబ్‌వాలీ-తిపాయ్ కట్టుబడి ఉందని తిపాయ్‌ని వ్యవస్థాపకుడు కేయూర్ జోషి గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇందులో స్థానిక సంస్కృతి, స్థిరమైన పద్ధతులు రెండింటినీ ప్రతిబింబించే పలు రకాల వంటకాలు ఉన్నాయన్నారు. తిపాయ్ సఫారీలు, ప్రకృతిలో నడక, జూనియర్ నేచురలిస్ట్ కార్యక్రమాలు, స్టార్‌గేజింగ్ తో పాటు ఇంకా మరెన్నో అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవన్నీ బాధ్యతాయుతమైన పర్యాటకం, శ్రేయస్సుతో కూడినవి అన్నారు. భారతీయ రుచుల వేడుకగా సతలాబ్‌వాలీ'ని డైరెక్టర్, వ్యవస్థాపక భాగస్వామి షెఫ్ అమ్నీందర్ సంధు భాగస్వామ్యంతో స్థాపించామని తెలిపారు.

## షాద్నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్ కు ఘన సన్మానం..!

**నందిగామ, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):**

షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నందిగామ మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్లేష్ ను ఫరూక్నగర్ మండల పరిధిలోని వెలిజర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, జగన్, జంగయ్య, యాదయ్య, శివ, రాములు, సురేష్, రమేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ఆదర్శమూర్తి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- చేవెళ్లలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, గ్రంథాలయ చైర్మన్**



చేవెళ్ల నవంబర్ 28(ప్రజా జ్యోతి):

బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆదర్శమూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో పూలే విగ్రహానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి స్థానిక నాయకులు తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ..బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.సమ సమాజ స్థాపనకు, బడుగు,బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ అన్నిట్లో సమాన హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయ సాధనలో అందరం కలిసి నడుద్దాం అన్నారు. పూలే ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మద్దెల జంగయ్య, షాబాద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు గ్రామస్తుల సహకారంతో పాఠశాల అభివృద్ధి కమిటీ ఏర్పాటు

మొయినాబాద్ నవంబర్ 28(ప్రజా జ్యోతి )

మొయినాబాద్ మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ చిలుకూరు పాఠశాలలో గ్రామస్తుల సహకారంతో పాఠశాల అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేశారు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ప్రధానోపాధ్యాయులు నర్సింలు సర్ పాఠశాలలో ఉన్నటువంటి చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుటకు గాను గ్రామ పెద్దలకు చెప్పడంతో సానుకూలంగా స్పందించారు పాఠశాల అభివృద్ధి కమిటీ పేరుతో కమిటీని ఏర్పాటు చేసుకున్నారు ఆ కమిటీకి ప్రెసిడెంట్, జనరల్ సెక్రెటరీ, అడ్వైజర్స్ గా గ్రామ పెద్దలను ఎన్ను కోవడం జరిగింది... చిలుకూరు జడ్.పి.హెచ్.ఎస్ మున్ముందు మన పాఠశాల అభివృద్ధి కోసం మేము ఎంతగానో కృషి చేస్తామని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మన చిలుకూరు పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని, విద్యార్థుల శారీర దారుఢ్యానికి ఆటలు ఎంతో అవసరమని, అందుకు సంబంధించిన ఆటవస్తువులను, ప్లే గ్రౌండ్, ఎస్. ఎస్. సి. విద్యార్థుల ప్రత్యేక తరగతులకు సంబంధించి స్నాక్స్ ఏర్పాటు చేస్తామని గురువారం జరిగిన పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో గ్రామస్తులు మాట్లాడుతూ స్కూల్ పిల్లలకు సమస్యలు లేకుండా మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు ఈ సమావేశంలో చిలుకూర్ మాజీ సర్పంచ్ గున్నాల గోపాల్ రెడ్డి. గరుగు రాజు ముదిరాజ్. మరియు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# ఉప్పెనై కదులుదాం.... దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

కుత్బుల్లాపూర్ నవంబర్ 28(ప్రజా జ్యోతి )

సమైక్య రాష్ట్ర సంకెళ్ళను తెంచి, తల్లి తెలంగాణ విముక్తి కోసం బిఆర్ఎస్ అధినేత, ఉద్యమ నేత కెసిఆర్ 2009 నవంబర్ 29న చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను స్మరించుకుంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సూచనల మేరకు రేపు గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించబోయే దీక్షా దివాస్ కార్యక్రమం విజయవంతం చేయుటకై కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జిహెచ్ఎంసిలోని డివిజన్లు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన తోనే అభివృద్ధి సాధ్యమని భావించిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ "తెలంగాణ వచ్చుడో... కెసిఆర్ సచ్చుడో" అనే ఉద్యమ పంథాలో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేస్తూ వారిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు అని అన్నారు. ఈ సన్నాహక సమావేశాల్లో భాగంగా

**125 - గాజులరామారం డివిజన్...**

దీక్ష దివాస్ కార్యక్రమం విజయవంతం పై గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి అధ్యక్షతన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, ప్యాక్స్ డైరెక్టర్ పరిశ శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం ఖాన్, అజయ్ గుప్తా, నవాబ్, తారా సింగ్, తిరుపతి యాదవ్, సుజాత, దూలప్ప, చందు ముదిరాజ్, చందు గౌడ్, సురేష్, చిన్న బాబి, శివ భాస్కర్, మూసాఖాన్, సుధాకర్, ఉపేందర్ రెడ్డి, చెట్ల వెంకటేష్, నారాయణ, హనుమంతు నాయక్, ఆసిఫ్, గౌస్ సుధాకర్ పాల్గొన్నారు.

**130 - సుభాష్ నగర్ డివిజన్.**

దీక్షా దివాస్ కార్యక్రమ సన్నాహక సమావేశంలో భాగంగా సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అధ్యక్షతన వారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పలు కాలనీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



**131 - కుత్బుల్లాపూర్ డివిజన్**

దీక్షా దివాస్ కార్యక్రమ సన్నాహక సమావేశంలో భాగంగా మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, మహేష్, నజీర్, మధుకర్ రెడ్డి, వెంకటేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

**132 - జీడిమెట్ల డివిజన్**

దీక్షా దివాస్ సన్నాహక సమావేశంలో భాగంగా 132 - జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశంలో సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్, ఎల్లా గౌడ్,నరేందర్ రెడ్డి, సంపత్ గౌడ్, తోకల నగేష్ రెడ్డి, యేసు, ఆటో బలరాం, నదిమ్ రాయ్, అనిల్, బాల మల్లేష్, జిల్లా నాయకురాలు అరుణ, కల్పన, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గతంలో నిర్వహించిన సర్వే ప్రకారం తుర్క చెరువుకు కంచెను ఏర్పాటు చేయండి

**-చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

కుత్బుల్లాపూర్ నవంబర్ 28(ప్రజా జ్యోతి )

నిన్న తురక చెరువు సందర్శనకు వచ్చిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన అనంతరం తుర్క చెరువును ఆనుకోని ఉన్న షెడ్డను తొలగించి మళ్లీ సర్వే చేయించి కోఆర్డినేట్ ఫిక్స్ చేయాలని తెలియజేశారని ఈరోజు వివిధ పత్రికల కథనాలను బట్టి అర్థమవుతుంది కానీ ఒకప్పుడు నిజాం తలాబ్ గా పిలవబడే తుర్క చెరువు సుందరీకరణ మరియు ట్రాక్ ఏర్పాటు చేస్తామని గత కొన్ని సంవత్సరాలుగా వాగ్దానాలు చేస్తూ ప్రస్తుత హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా గెలుపొందిన వివేకనంద గారు దానికి వంత పడుతున్న స్థానిక నాయకులు గతంలో సేవ్ తుర్క చెరువు పేరుతో 57 ఎకరాల్లో ఉన్న చెరువు అక్రమ కట్టడాల వలన కుచించిపోయి చెరువులో డ్రైనేజీ కలవడం వలన చెరువు పరిరక్షణకు ముప్పువాటిల్లే పరిస్థితి ఉందని స్థానికులు అనేకమార్లు వివిధ అధికారులతో మొర పెట్టుకోగా జూన్ 15 2024 న మున్సిపల్ శాఖ మరియు నీటి పారుదల శాఖ సంయుక్తంగా నీటి పారుదల శాఖ డి ఈ శ్రీనివాస్ , ఏ ఈ సారా ఆధ్వర్యంలో మార్నింగ్ నుండి దాదాపు రాత్రి వరకు సర్వే చేసి కోఆర్డినేట్స్ ఫిక్స్ చేయడం అదే విధంగా దాదాపు 55 నుండి 60 కడీలను కూడా పాతడం జరిగింది కోఆర్డినేట్స్ ఫిక్స్ చేసి దాదాపు 6 నెలలు పూర్తవుతుంది అప్పుడే అధికారులు చెరువు చుట్టూ కబ్జాలు గురి కాకుండా కంచ వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే స్థానిక అధికారులు కూడా ప్రకటించడం జరిగింది కానీ నిన్న పర్యటించిన హైడ్రా కమిషనర్



రంగనాథ్ పాత సీసాలో కొత్త సారలాగా మళ్లీ కోఆర్డినేట్స్ ఏర్పాటు చేసి చెరువులను పరిరక్షించాలి అని చెప్పడం చూస్తే హైడ్రా హవా తగ్గిందా లేదా చెరువులను పరిరక్షించడంలో గతంలో టిఆర్ఎస్ అవలంబించిన ధోరణి కాంగ్రెస్ కూడా అవలంబిస్తుందా అనే సందేహం కలుగుతుంది గతంలో సర్వే చేసిన ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సర్వే కోఆర్డినేట్స్ ఆధారంగా చెరువుకు సంబంధించిన బఫర్ జోన్ లో ఉన్న అక్రమాల పైన వెంటనే చర్యలు చేపట్టి చెరువును కాపాడాలని అదేవిధంగా హైడ్రా పైనా ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలుపుకోవాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం త్వరలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా కలిసి వివరాలు తెలియజేస్తామని తెలియజేశారు

# ఓల్డ్ హైవే పనులు త్వరగా చేపట్టినందుకు కాంట్రాక్టర్ కు సన్మానం

నందిగామ, నవంబర్ 28(ప్రజాజ్యోతి):

షాద్ నగర్ పట్టణంలోని ఓల్డ్ హైవే రోడ్డు విస్తరణ పనులను త్వరగా తిను చేపట్టిన ప్రముఖ కాంట్రాక్టర్ మోహన్ రెడ్డిని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మర్యాదపూర్వకంగా సన్మానించారు. అనుకున్న సమయం ప్రకారం రోడ్డును నాణ్యతగా నిర్మించడంతోపాటు ప్రజలు కోరిన విధంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం ప్రజలకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంట్రాక్టర్ మోహన్ రెడ్డిని పిలిచి శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కార్యకర్తలు కూడా మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, బాలరాజు గౌడ్, రఘు, జగదీశ్వరప్ప, కేకే కృష్ణ, జితేందర్ రెడ్డి, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**- ముందస్తు అరెస్టులు అప్రజాస్వామీకం**

**- లాగచర్ల రైతు కుటుంబాల పరామర్శకు వెళ్లిన పిడిఎస్ యు రాష్ట్ర బృందాన్ని అక్రమంగా అరెస్టు తీవ్రంగా ఖండిస్తున్నాం**

**- పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాజేష్**

**చేవెళ్ల నవంబర్ 28(ప్రజా జ్యోతి):**

పోలీసుల అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాజేష్ అన్నారు. గురువారం పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు పి మహేష్ పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు శ్రీను, ఆసిఫ్, రహీం , రాజేశ్వర్, లోకేష్ ,అక్షిత్, శ్రీకాంత్ అశోక్,మస్తాను లగచర్ల బాధితులను పరామర్శించి మాట్లాడదామని వస్తున్న పిడిఎస్ యు రాష్ట్ర బృందాన్ని పరిగిలో అడ్డగించి పోలీస్ స్టేషన్ కు తరలించడం అప్రాజస్వామికమన్నారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాస్ ను తాండూర్ లో ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్టులు అన్నీ కూడా అప్రజా స్వామీక మైనవిగా పిడిఎస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజేష్ తీవ్రంగా ఖండిస్తు న్నాన న్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లా డుతూ... రాష్ట్ర ప్రభుత్వం లగచర్ల దరిదాపు ల్లోకి ఎవరిని రానివ్వకుండా లగచర్ల భూ బాధితుల తోటి ఎవరిని కలిసి మాట్లాడటానికి అవకాశం ఇవ్వకుండా అడ్డుకోవడం సరైంది కాదని ఫార్మా భూ బాధిత రైతులకు స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలన్నారు. పోలీస్ క్యాంపులు ఎత్తివేయాలి. ఫార్మా కంపెనీ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. డిమాండ్ చేస్తూ అరెస్టు అయినటువంటి పిడిఎస్ యు నాయకులందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.




# టి-హబ్‌లో జరిగిన సస్టైనబిలిటీ ఇంపాక్ట్ మ్యాటర్స్ రోడ్ షో

**శేరిలింగంపల్లి,నవంబర్ 28 (ప్రజాజ్యోతి):**

చాలా మంది వినియోగదారులు ఈసీజీ పర్యావరణ, సామాజిక,పాలన సుస్థిరత పట్ల స్పృహ కలిగి ఉన్నారు.స్థిరమైన ఉత్పత్తుల కోసం ఎక్కువ చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారు.మెకిన్సే సర్వే ప్రకారం 60% మంది స్థిరమైన ప్యాకేజింగ్ ఉత్పత్తి కోసం ఎక్కువ చెల్లించడానికి తమ సుముఖత వ్యక్తం చేశారు. అదే మెకిన్సే సర్వేలో,75%మిలీనియల్స్ వారు కొనుగోలు చేసినప్పుడు స్థిరత్వాన్ని పరిగణనలోకి తీసుకుంటారని ప్రతిస్పందించారు. మరొక పి డబ్ల్యు సి సర్వేలో, స్థిరంగా ఉత్పత్తి చేయబడిన వస్తువుల కోసం వినియోగదారులు సగటున 9.7% ఎక్కువ చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారని కనుగొనబడింది.31% మంది వినియోగదారులు తమ చివరి కొనుగోలు ప్రాథమికంగా "స్థిరమైన" లేదా పర్యావరణ బాధ్యత కలిగిన వస్తువులతో రూపొందించబడిందని రూఢీ చేసుకొని కొనుక్కొన్నామని వెల్లడించారు. వినియోగదారులు పర్యావరణంపై తమ ప్రభావాన్ని తగ్గించడానికి వారి కొనుగోలు ప్రవర్తనలను మార్చికోవడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. వినియోగదారులు సస్టైనబిలిటీ ప్రీమియంలు చెల్లించడానికి కూడా సిద్ధంగా ఉన్నారు. అయినప్పటికీ, ప్రభుత్వాలు మాత్రం సస్టైనబిలిటీ పట్ల సరైన రీతిలో స్పందించడం లేదని మాదాపూర్‌లోని టి-హబ్‌లో జరిగిన సస్టైనబిలిటీ ఇంపాక్ట్ విషయాలపై రోడ్ షోలో చాలా మంది వక్తలు అభిప్రాయపడ్డారు.వివేక్ సుబ్రమణియన్, ఫోర్త్ పార్ట్నర్ ఎనర్జీ సహ వ్యవస్థాపకుడు ఈ డి వంటి అనేక మంది నిపుణులుబీ ఇద్దరు విదేశీ స్పీకర్లు మారిసియో సాంపర్, సీఈఓ,స్మాల్ ఎంటర్‌ప్రైజ్ అసిస్టెన్స్ ఫండ్స్, కొలంబియాబీ కీరన్ బాయిల్, సీఈఓ, 100% సోషల్ ఇంపాక్ట్ యాక్సిలరేటర్ చైర్, ఇంపాక్ట్ ఇన్వెస్టింగ్ ఇన్స్టిట్యూట్, యూకే ఇతరులు 40 ప్లస్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.




# దర్యాప్తు వేగవంతం చేయాలి: సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, ఐపీఎస్

**-బాలానగర్ డీసీపీ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం**

**శేరిలింగంపల్లి,నవంబర్ 28 (ప్రజాజ్యోతి):**

బాలానగర్ డీసీపీ కార్యాలయ సమావేశ మందిరంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్, బాలానగర్ జోన్‌కు చెందిన పోలీసు అధికారులతో కలిసి క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం, దర్యాప్తు వేగవంతం చేయడంపై దృష్టి సారించిన కమిషనర్ బాలానగర్ జోన్ పరిధిలోని అన్ని కేసుల స్థితిగతులపై సమీక్షించారు.సెక్షన్ 174 కేసులను పరిష్కరించడం,కేసుల వేగవంతమైన పురోగతిని నిర్ధారించడం,కొనసాగుతున్న ట్రయల్స్ కోసం ఛార్జ్ షీట్ నంబర్‌లను సురక్షితంగా ఉంచడానికి న్యాయ అధికారులతో సమన్వయాన్ని మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించారు. కిడ్నాప్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, సకాలంలో చర్యలు తీసుకుని న్యాయం జరిగేలా చూడాలన్నారు.నాన్-బెయిలబుల్ వారెంట్లు తప్పిపోయిన వ్యక్తుల కేసులను, ముఖ్యంగా మహిళలు, పిల్లలకు సంబంధించిన కేసులను పరిష్కరించే వ్యూహాలను కూడా సమీక్ష కవర్ చేసింది. సైబర్ నేరాలను ఎదుర్కోవడానికి, మోసాలను నిరోధించడానికి ప్రజలకు అవగాహన ప్రచారాల ప్రాముఖ్యతను కమిషనర్ హైలైట్ చేశారు.చర్చల్లో పోక్సో చట్టం అమలు,రౌడీ చర్యలు,ఆస్తి సంబంధిత నేరాలు,ఫోర్జరీ, దోపిడీ ఎన్ డి పి ఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్) కేసుల్లో శిక్షా రేట్లను మెరుగుపరచడం వంటివి ఉన్నాయి.విచారణను వేగవంతం చేయాలని, అరెస్టులలో జాప్యాన్ని నివారించాలని, కేసులను సమర్థ



వంతంగా నిర్వహించడంలో లోపాలను పరిష్కరించాలని సీపీ అధికారులను ఆదేశించారు. మహిళలు పిల్లలపై నేరాలకు సంబంధించిన కేసులపై సత్వర చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. పునరావృతమయ్యే నేరస్థులపై పిడి చట్టాన్ని ప్రయోగించాలని కోరారు. సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రజలను ప్రోత్సహించడం నేరారోపణలను నిర్ధారించడానికి కోర్టు విచారణలలో వాటిని కీలకమైన సాక్ష్యంగా ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను కమిషనర్ నొక్కి చెప్పారు. సమావేశంలో బాలానగర్ డీసీపీ కె.సురేష్ కుమార్,ఐపీఎస్, క్రైమ్స్ డీసీపీ కె.నరసింహ,ఐపీఎస్, ఎస్బీ డీసీపీ సాయిశ్రీ, సైబర్ క్రైమ్స్ డీసీపీ శ్రీబాలాదేవి, ఎస్ ఓటీ డీసీపీ శ్రీనివాస్ గుప్తా,ఏడీసీపీ పి.సత్యనారాయణ,ఎస్ ఓటీ ఏడీసీపీ శోభన్ సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.కుమార్, బాలానగర్ ఏసిపి హనుమంతరావు, కూకట్‌పల్లి ఏసీపి కె. శ్రీనివాస్ రావు, సిసిఎస్ ఏసీపి కళింగరావు, డబ్ల్యూ - సి ఎస్ డబ్ల్యూ బాలానగర్ మండలానికి చెందిన ఏసీపీ ప్రసన్న కుమార్, ఎస్‌హెచ్‌ఓలు, ఎస్‌ఐలు, ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఎన్‌జేజీ గార్డెన్ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన కార్తిక్ రెడ్డి



**చేవెళ్ల నవంబర్ 28(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల పరిధి అంతారం గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సులోచన అంజన్‌గౌడ్ అంతారం గ్రామం చిట్టెంపల్లి గేటు వద్ద నూతనంగా నిర్మించిన ఎన్‌జేజీ గార్డెన్ అండ్ ఫంక్షన్ హాల్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి గురువారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు కెప్టెన్ అంజన్ గౌడ్‌ను కార్తీక్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సామ నరేందర్ రెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింలు, బిఆర్ఎస్ నాయకులు మహేందర్ గౌడ్, వీరాంజనేయులు, బాకపురం రామస్వామి, తెలుగు నవీన్, మండల మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ గని, నర్సింలు, మాజీ ఎంపీటీసీ ఎల్లన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్'ను విజయవంతం చేద్దాం

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్**



**చేవెళ్ల నవంబర్ 28(ప్రజా జ్యోతి):**

దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చేవెళ్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ. . బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా దీక్ష దివస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా శుక్రవారం ఉదయం 9 గంటలకు చేవెళ్ల మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ముందు బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగర వేసి జిల్లా పార్టీ కార్యాలయం శంషాబాద్ లో ఏర్పాటు చేసిన దీక్ష దివస్ కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు భారీగా హాజరు కావాలన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పి ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం చేసిన మహా నాయకులు కేసీఆర్ అని తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన నవంబర్ 29 2029 కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొకసారి గుర్తు చేసుకోవాలన్నారు.కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమానికి వివిధ గ్రామాల బిఆర్ఎస్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు, ఉద్యమ కారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్**



బషీరాబాద్ నవంబర్ 28 ప్రజాజ్యోతి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్ అన్నారు.బషీరాబాద్ మండలంలో గురువారం రోజు జిల్లా అడిషనల్ కలెక్టర్, లింగ్య నాయక్, డిఎస్ సి ఓ మోహన్ బాబు, తాహశీల్దార్ వెంకటేష్, గొట్టిఖుర్దు, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని, కాశీంపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని అకస్మాత్తుగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం వండి పెట్టాలని అన్నారు, విద్యార్థులకు వండించే బియ్యాన్ని పరిశీలించి శుభ్రంగా కడిగి వంట పత్రాల నీటిగా ఉండాలని అన్నారు మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వండి పెట్టాలని ఏజెన్సీకి తెలియజేశారు . కాశీంపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని రైతులు వడ్లు అమ్మిన వెంటనే వారి ఖాతాలో డబ్బు జమ చేయాలని, తూకంలో ఎటువంటి మోసాలు జరిగిన కఠిన చర్యలు ఉంటాయని ఐకెపి నుంచి వడ్లు కొనుగోలు చేసే వారికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఓ పద్మారావు సిసి రాములు, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరులో రైతు పండుగ

యాలాల్ నవంబర్ 28 ప్రజా జ్యోతి




తెలంగాణలో రైతు పండుగ ప్రారంభమైంది. సీఎం రేవంత్ సర్కార్ మూడు రోజుల పాటు రైతు విజయోత్సవ వేడుకలను నిర్వహించ నుంది. ఆధునిక వ్యవసాయ పద్ధతులు లాభ సాటి విధానాలు వివిధ పంట ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించే ప్రధాన ఉద్దేశంతో రైతు పండుగ నిర్వహించనున్నారు. తొలి ఏడాది రైతు సంక్షేమానికి రూపాయలు 55 వేల కోట్లు ఖర్చు చేసిద్ది రేవంత్ సర్కార్. రాష్ట్రంలో ఏడాది పాటు అనేక వ్యవసాయ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సంక్షేమ పథకాలను వివరించే కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రైతు పండుగ కార్యక్రమానికి యాలాల మండల పరిధి లో నుండి నాయకులు కార్యకర్తలు రైతులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2023- 24 ధాన్యం కొనుగోళ్లకు రూపాయలు 10,547 కోట్లు రేవంత్ సర్కార్ ఖర్చు చేసిందన్నారు. రైతు బీమా పథకం ప్రీమియం కోసం ఒక 1,455 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. పంటల బీమా ప్రీమియం 1300 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఈ 12 నెలల్లో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేరినంత గొప్ప కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలను ప్రతి రైతుకు వివరంగా వివరించే కార్యక్రమమే ఈ రైతు పండుగ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# చిలుకూరులో అయ్యప్ప శరణు ఘోషతో మార్మోగిన మహా పడిపూజ

**-ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ స్వామి**

మొయినాబాద్ నవంబర్ ,28 (ప్రజా జ్యోతి)

స్వామి శరణం అయ్యప్ప శరణం శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప నామ స్మరణతో చిలుకూరు గ్రామం మార్మోగింది గురువారం మండల పరిధిలోని చిలుకూరు లో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ స్వామి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత లభిస్తుందని ఆయన కోరారు అయ్యప్ప మహా పడిపూజను నరసింహ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు చిలుకూరు గ్రామానికి చెందిన జొన్నాడ యాదయ్య ముదిరాజ్, కుమారుడు అఖిలేష్ ముదిరాజ్ స్వామి, ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజను గురు స్వామితో మంత్రో చరణాల మధ్య అయ్యప్ప మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు ఈ పూజలో ముందుగా గణపతి హోమం గణపతి పూజ కుమారస్వామి పూజతో పాటు అయ్యప్ప స్వామికి పూజ నిర్వహించి పూలు పండ్లు నూతన వస్త్రాలు నైవేద్యాన్ని సమర్పించారు అనంతరం అయ్యప్ప పాటలు మాల ధరించిన అయ్యప్ప స్వాములను నృత్యాలతో



ఆడుతూ పాడుతూ భక్తిశ్రద్ధలతో చిలుకూరు గ్రామంలో అయ్యప్ప నామ స్మరణతో మార్మోగింది దీంతో చిలుకూరులో అయ్యప్ప నామస్మరణతో పాటు ఆట పాటలు నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి 41 ఒక రోజు మండల పూజను నిర్వహిస్తారు గురువారం మహా పడిపూజ లో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఆధ్యాత్మిక చింతనతో మనిషికి ప్రశాంతత దొరుకుతుందని భక్తులకు స్వామివారి దర్శనంతో పాటు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిలుకూరు అయ్యప్ప స్వాములు ఇతర గ్రామాల స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# దీక్షా దివాస్ ను విజయవంతం చేయండి

**-పెద్ద ఎత్తున పాల్గొనాలని కార్యకర్తలకు పిలుపు**
**-కేసీఆర్ దీక్షతో ఢిల్లీ మెడలు వంచారు**
**-ప్రాణత్యాగానికి సైతం వెనకాడలేదు**
**-భవిష్యత్ తరాలకు ఉద్యమ స్ఫూర్తి తెలిసేలా కార్యక్రమాలు**
**-భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి**

శేరిలింగంపల్లి,నవంబర్ 28 (ప్రజాజ్యోతి):

నేటి దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.పెద్ద ఎత్తున భారాస శ్రేణులు పాల్గొనాలని కోరారు.ప్రత్యేక తెలంగాణ కోసం కేసీఆర్ దీక్షా దివాస్ చేపట్టారని గుర్తు చేశారు.ఆ రోజును ఘనంగా నిర్వహించాలని, తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజుగా అభివర్ణించారు.ఆ ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు వివరించాలని భారాస శ్రేణులకు తెలిపారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఆ నాడు ప్రాణత్యాగానికి కూడా వెనకాడలేదని కొనియాడారు. కేసీఆర్ చేసిన పోరాటంతో ఢిల్లీ తలవంచిందన్నారు. హస్తిన పెద్దలను తెలంగాణ ఇచ్చేలా చేసిన ఘనత కేవలం కేసీఆర్ పోరాటమేనని గుర్తు చేశారు.ఆయన గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు తెలియజెప్పాల్సిన అవసరం ఉందని రవీందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లిలోని భారాస శ్రేణులు పెద్ద ఎత్తున దీక్షా దివాస్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై కేసీఆర్ పోరాట స్ఫూర్తితో పోరాడనున్నట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు.తెలంగాణలో రానుంది భారాస



ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్ చేసిన పోరాటంతో దెబ్బకు రేవంత్ రెడ్డి దిగివచ్చి అదానీ 100 కోట్లను వెనక్కి ఇచ్చారన్నారు. తెలంగాణను గుజరాతీ గులామ్ లకు అప్పగిస్తామంటూ అసలైన తెలంగాణ వాదులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. భవిష్యత్ లో మరిన్ని పోరాటాలు చేయడానికి గులాబీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని,ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై నిలదీస్తూనే ఉంటామని రవీందర్ యాదవ్ వెల్లడించారు.

# ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో చోటు దక్కాలని పూజలు

**-పూజలు చేసిన మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్**

యాచారం, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):

ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి మంత్రివర్గంలో చోటు దక్కాలని మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ గురువారం కర్మాన్ఘాట్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్ మాట్లాడారు. మల్రెడ్డి రంగారెడ్డి 2023 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందారని ఎమ్మెల్యేగా గెలుపొందిన నుంచి సంక్షేమంలోనూ, అభివృద్ధిలోనూ నియోజకవర్గంలో అన్ని విధాల గణనీయమైన మార్పును తీసుకొస్తున్నారని ఈ ఘనత మల్రెడ్డి రంగారెడ్డి కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల లబ్ది పేద ప్రజలందరూ పొందేలా కార్యకర్తలు, నాయకులు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా విస్తృతంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్



పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీ మరింతగా అభివృద్ధి చెందాలని పార్టీ కోసం ఎన్నో సేవలందించారని అన్నారు. 1981లో హయత్ నగర్ మండలం తొర్రూరు నుంచి సర్పంచ్ గా గెలుపొందారని, డిసిసిబి డైరెక్టర్ గాను, అతిపెద్ద నియోజకవర్గం మలక్పేట్ నుంచి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో ఎమ్మెల్యే కృషి మరింత గణనీయంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే కు మంత్రి పదవి ఇవ్వడం వల్లే నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత గణనీయమైన అభివృద్ధిని సంతరించుకుంటుందని ఈ క్రమంలో పార్టీ అధిష్టాన పెద్దలు ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

**-చిత్రపటానికి నివాళులు అర్పించిన బిసి సంఘం కన్వీనర్ రాజ్ కుమార్**

**-కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్**

**తాండూర్ నవంబర్ 28 ప్రజాజ్యోతి :**



తాండూర్ నియోజకవర్గం బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ కుల వివక్షతను రూపుమాపాలనే సంకల్పంతో ముందుకెళ్లిన మహానీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు మన అందరి మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆనాడు ఉన్నటువంటి కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప మహానీయుడని పేర్కొన్నారు.మహిళలను విద్యాకు దూరం చేసి నిషేధించిన ఆరోజుల్లో తన భార్యనే ఉపాధ్యాయు రాలుగా మార్చి మహిళ విద్యను మహిళలకు విద్య నేర్పే బాధ్యతలో కీలక పాత్రం పోషించిన వ్యక్తి అన్నారు. అదేవిధంగా పేద బడుగు బలగలక్షేత్రం మహిళలతో పాటు పేదలకు విద్యను అందించడం కోసం మరో 54 పాఠశాలు నెలకొల్పి ఆదర్శంగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ షుకుర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, మీడియా ఇంచార్జ్ బస్వరాజ్, నాయకులు కోటం సిద్ది లింగం, ప్రేమ్ కుమార్, అజిత్ ఠాకూర్, జోసఫ్, సయ్యద్, రాజు, జాంగీర్, శివ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా నిరంతరం కృషి చేయాలి

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 28(ప్రజా జ్యోతి):**



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా నిరంతరం కృషి చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్అన్నారు. వికారాబాద్ జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరానికి సంబందించి అన్ని సబ్జెక్టులలో సిలబస్ ను త్వరగా పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఉదయం పూట స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. చురుకైన విద్యార్థులనుగుర్తించిఎంసెట్ మరియు నీట్ ప్రవేశ పరీక్షలకనుగుణంగా శిక్షణ ఇవ్వాలన్నారు. సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ ప్రారంభించినందున త్వరగా సిలబస్ ను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం చదువుతూ మొదటి సంవత్సరం బ్యాక్ లాగ్ సబ్జెక్టులు ఉన్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని అన్నారు. తరుచుగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఇంటర్ విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలని అన్నారు. షెడ్యూల్ ప్రకారం తరచుగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం నిర్వహించిన పరీక్షా ఫలితాలను ఆయన సమీక్షించారు. ఫెయిల్ అయిన విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ద వహించాలని అన్నారు. ఈ సందర్భంగా అధిక పాస్ పర్సెంటేజ్ సాదించాలని ప్రిన్సిపాల్స్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు నర్సింహా రెడ్డి ,రూపా లక్ష్మి, విజయ కుమార్ , బుచ్చి రెడ్డి , సురేశ్వర స్వామి,కుమార స్వామి, స్వర్ణ లత, వెంకటేశ్వర రావు, మాక్బూల్, సీనియర్ అసిస్టెంట్ వినోద్ జూనియర్ అసిస్టెంట్ సలీమా బేగం, ఇందిరమ్మ పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ లో రైతు మేళ,రైతు సదస్సు

**- రైతులకు చౌడాపూర్, మరికల్ నుంచి రెండు స్పెషల్ బస్సుల సౌకర్యం ఏర్పాట్లు**

**- రైతులకు అవగాహన సదస్సు పై ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 28 :**



వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలోని రైతు పండగ ప్రోగ్రాం 28,29,30వ తేదీలలో మహబూబ్ నగర్ లో జరుగు రైతు మేళ రైతు సదస్సు కోసం మన చౌడపూర్ మండలం నుండి 28వ తేది అనగా గురువారం రోజు ప్రొద్దున 9.00 గంటలకు 2 బస్సులను వ్యవసాయ శాఖ వారు ఏర్పాటు చేయడం జరుగింది. 1.చౌడపూర్ ఎం.ఆర్.ఓ ఆఫీస్ దగ్గర ఒక బస్సు 2.మరికల్ గ్రామపంచాయతీ ఒక బస్సు కావున మన మరికల్ క్లస్టర్ రైతులు అట్టి రైతు మేళ కార్యక్రమం లో పాల్గొని రైతులకి ఆధునిక వ్యవసాయ విధానాలపై వివరణలు,వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ మత్స్య తదితర రంగాలకు చెందిన ఆదర్శ రైతులచే ప్రసంగాలు, విజయ గాథలపై వీడియో ప్రదర్శనలు,వివిధ రకాల పంట రీతులు,హైబ్రిడ్ వంగడాలు, అన్ని పంటలకు సంబంధించిన 200 వరకు స్టాల్స్ డ్రిప్, స్ప్రింక్లర్, విత్తనాలు, ఆధునిక వ్యవసాయ యంత్రాలు,సేంద్రీయ ఆధారిత ఉత్పత్తులు, మందులు, ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలపై ప్రదర్శన స్టాళ్లను సంబంధిత శాఖలు ఏర్పాటు చేశారు. కావునా ఈ అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకొని వ్యవసాయ మేళ కి వెళ్లి సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంఏఓ చౌడాపూర్ పరిమళ, వ్యవసాయ విస్తరణ అధికారులు విశ్వనాథ్, వంశీకృష్ణ, సాయిరాం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్, వెంకటయ్య గౌడ్, మాసయ్య, ఎరుకుల యాదయ్య, కృష్ణయ్య, బి.వెంకటేష్, భిచ్చయ్య, చిన్నయ్య, వాల్యా నాయక్, సలీమ్, కాజపాషా, జనార్ధన్ రెడ్డి, కేశవులు చౌడాపూర్ మండలంలోని అన్ని గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-చౌడాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్**



**చౌడాపూర్ మండల్(ప్రజా జ్యోతి) నవంబర్ 28 :**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో పరిగి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజల మనిషి, ప్రజా సేవకుడు, నిరంతరం బడుగు బలహీన వర్గాల కోసం శ్రమిస్తున్న టువంటి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు చౌడాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్, పి.ఎ.సి.ఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, బి.వెంకటేష్ చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం, చేవ్వ యాదయ్య, నిల్యానాయక్, చిన్నయ్య, యాదయ్య, బుచ్చయ్య, గోపాల్, మణికంఠ, శరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# అక్రమ మైనింగ్ చేపడితే చర్యలు తప్పవు

**-మైనింగ్ ఏడి సత్యనారాయణ**



**తాండూర్ నవంబర్ 28 ప్రజా జ్యోతి :**

అనుమతులు లేకుండా అక్రమంగా మైనింగ్ సేపడితే చర్యలు తప్పవని తాండూర్ గనులు భూగర్భ జలవనుల శాఖ ఏడి సత్యనారాయణ హెచ్చరించారు. తాండూరు మండలం మల్కాపూర్ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 75 లో అక్రమంగా కొనసాగిస్తున్న గనులకు సరఫరా చేస్తున్న విద్యుత్ కనెక్షన్ ను తొలగించామని చెప్పారు. నాపరాతి నిక్షేపాలు ఉన్న ప్రాంతాలు ఓగిపూర్, మల్కాపూర్, కొత్లాపూర్, సంగెం కలాన్ గ్రామాలలో అక్రమంగా కొనసాగిస్తున్న నాప రాతి గనులను ఆయన పరిశీలించారు.తాండూరు మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమి 75 సర్వే నెంబర్ లో అక్రమ గని తవకాలు చేపడుతున్నారంటూ సంతోష్ కుమార్ అనే వ్యక్తి తనకు చెందిన రెండు ఎకరాల భూమిని ప్రభుత్వం పంపిణీ చేసిందని చెప్పారు. ఇట్టి భూమిలో కొంతమంది వ్యక్తులు ఏ విధమైన సర్వే చేయకుండా అక్రమంగా మైనింగ్ తవ్వకాలు కొనసాగించడంతో మైనింగ్ లోక్ అదాలత్ లో పిటిషన్ దాఖలు చేశారని ఏడి వెల్లడించారు. దాని ఆధారంగా మైనింగ్ ఏడి సత్యనారాయణ అధికారుల బృందంతో వెళ్లి అట్టి గని తవ్వకాలు చెరుపకుండా ఉండేందుకు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి విద్యుత్ సరఫరా నిలిపివేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నిర్మల ఇతర అధికారులు ఉన్నారు.

## ఎమ్మెల్యే టిఆర్ఆర్ జన్మదిన వేడుకలు

- విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు



దోమ నవంబర్ 28 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలో ని మోత్కూర్ గ్రామం లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు మోత్కూర్ ప్రైమరీ స్కూల్ లోని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మురళీధర్ రెడ్డి, ప్రధానో పాధ్యాయులు పాండు, మండల ప్రధాన కార్యదర్శి ఎండీ షబ్బీర్, ఖైసార్, మొగులాలీ, సండి కృష్ణయ్య, మొగులయ్య, నరేష్, చెంద్రయ్య, ఉపాధ్యాయుల బృందం, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా సీఎంఆర్ఎఫ్



కొల్చారం (ప్రజాజ్యోతి ) నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి సహకారంతో పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన పుల్లబోయిన కమలమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 33,000 రూపాయల డబ్బులు మంజూరు కాగా గురువారం నాడు లబ్ధిదారురాలికి సీఎంఆర్ఎఫ్ చెక్కును యువ నాయకుడు పుల్లబోయిన దుర్గేష్ అందజేశారు.

## ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు అందజేస్తా

-వీరభద్ర స్వామిని దర్శించుకొన్న చైర్మన్ చంద్రపాల్

కొల్చారం (ప్రజాజ్యోతి ) మండల కేంద్రమైన కొల్చారంలోని స్థానిక వీరభద్ర ఆలయ అభివృద్ధి కి తన వంతు గా లక్ష రూపాయలు అందిస్తానని మెదక్ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరు చంద్రపాల్ హామీ ఇచ్చారు. గురువారం నాడు శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి ఆలయ పూజారి మహేష్ కుమార్ మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్ర కలిగిన పురాతన వీరభద్రాలయం మహిమ గలదని స్వామి కొలిచిన భక్తులకు కోరిన కోరికలు నేర వేరుతాయని అన్నారు.త్వరలోనే హామీ ఇచ్చిన లక్ష రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమా రాజా గౌడ్,బిఆర్ఎస్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, కండక్టర్ సంగమేశ్వర్, ర్యాగళ్ల ఆనంద్, ఎండుగుల కృష్ణ, జటబోయిన శ్రీశైలం, కమ్మరి దశరథ్, ముత్యం శ్రీనివాస్, ఆరుగొండ అశోక్, విశ్రాంత ఉపాధ్యాయులు ర్యాగళ్ల వీరయ్య, ప్రేమ్ కుమార్ జూలకంటి సంగమేశ్వర్, భక్తులు పాల్గొన్నారు.



# రైతులు నాణ్యమైన విత్తనాలనే కొనాలి.

కుల్కచర్ల, నవంబర్ 28, ప్రజాజ్యోతి రైతులు అధిక దిగుబడుల కోసం నాణ్యమైన విత్తనాలని వాడాలని జబర్దస్త్ నటుడు రాజమౌళి అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచెర్ల గ్రామంలో నూజివీడు సీడ్స్ వారి విత్తనాల పని తీరు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ వారి ఉత్పాదనలు ఎన్ పి 9153 పుష్కల్ విత్తనాలను వాడడం వల్ల అధిక దిగుబడులు పొందవచ్చని ఇవి ఖరీఫ్ రబీ రెండు సీజన్లకు అనుకూలమైన దొడ్డు రకాలని ఆయన రైతులకు వివరించారు. ఈ విత్తనాలు తెగుళ్లను సమర్థవంతంగా తట్టుకునే సామర్థ్యం కలవని ఎకరానికి దాదాపుగా 40 నుండి 45 బస్తాల వరకు దిగుబడి పొందవచ్చని ఆయన వివరించారు. అన్నం పెట్టే రైతు దేశానికి రాజు లాంటివాడని రైతు లాభాలలో ఉన్నప్పుడే వ్యవసాయంపై మరింత ఆసక్తి కనబరిచి ఉత్సాహంగా పనిచేస్తారని తెలిపారు. ప్రతిరోజు రైతు సమయంతో సంబంధం లేకుండా 24 గంటలు పొలంలోనే ఉంటాడని తన పొలం పంట బాగోగుల గురించి ఆలోచిస్తూ ఉంటాడని మంచి విత్తనాలు వాడితే మంచి ఆదాయం పొందవచ్చని ఆయన రైతులకు సూచించారు. ఈ విషయమై ఆయన ఎన్ పి 9153 పుష్కల్ రకం సాగు చేసిన పొలాలను ప్రత్యక్షంగా జబర్దస్త్ స్కిట్ రూపంలో సినీ నటుడు మల్లికార్జున తో కలిసి ఆయన ప్రదర్శించారు. వ్యవసాయ పరిశోధనలో 50 సంవత్సరాల అనుభవం గల సంస్థ నూజివీడు సీడ్ సంస్థ అని అన్నారు. ఈ విత్తనాలు ఖరీఫ్ రబీ రెండు సీజన్లలోనూ సులభంగా సాగు చేసేలా, నీటిపారుదల తక్కువగా ఉన్న మెట్ట ప్రాంతాలకు చాలా అనుకూలత గల విత్తనాలని తెలిపారు. దోమపోటు బిఎల్బి లను సమర్థవంతంగా తట్టుకుంటుందని తక్కువ సస్యరక్షణ వ్యయంతో, 120 నుండి 125 రోజుల స్వల్ప వివధిలోని మెరుగైన దిగుబడిని ఇస్తాయని అన్నారు. ఈ విత్తనాలను వాడటం వల్ల కంకులు పెద్దగా పెరుగుతాయని ఈ ధాన్యానికి వ్యవసాయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సీడ్స్ టెరిటరీ సేల్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, మార్కెటింగ్ ఆఫీసర్ బాల ప్రసాద్, మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్, ఇతర మార్కెటింగ్ సిబ్బంది, విత్తన పంపిణీదారులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్.... నూజివీడు సీడ్స్ విత్తనాలను పరిచయం చేస్తున్న జబర్దస్త్ ఆర్టిస్ట్ రాజమౌళి.




# రైతు సదస్సు కు బయలుదేరిన ముజాహిద్పూర్ రైతులు

- రైతు మేళాను సద్వినియోగం చేసుకోవాలి
- మార్కెట్ కమిటీ చైర్మన్ బి ఎస్ ఆంజనేయులు

కుల్కచర్ల, నవంబర్ 28, ప్రజాజ్యోతి ఈనెల 28, 29, 30వ తేదీలలో మహబూబ్ నగర్ లో జరుగు రాష్ట్రస్థాయి రైతు మేళ, రైతు సదస్సును రైతులు ఉపయోగించుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం, ముజాహిద్పూర్ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో రైతులు మహబూబ్ నగర్ కు బయలుదేరి వెళ్లారు. ఎందుకుగాను కుల్కచర్ల మండల పరిషత్ ఆఫీస్, ముజాహిద్పూర్ గ్రామపంచాయతీ నుంచి రెండు బస్సులలో కార్యక్రమానికి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మేళాలో రైతులకి ఆధునిక వ్యవసాయ విధానాలపై వివరణలు వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ, మత్స్య తదితర రంగాల్లో నిష్ణాతులైన ఆదర్శ రైతుల చే ప్రసంగాలు వారి విజయ రహస్యాలపై వీడియో ప్రదర్శనలు ఉంటాయని ఆయన తెలిపారు. డ్రిప్, స్ప్రింక్లర్, విత్తనాలు, ఆధునిక వ్యవసాయ యంత్రాలు, సేంద్రీయ ఆధారిత ఉత్పత్తులు, మందులు, ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలపై ప్రదర్శనస్టాలను సంబంధిత శాఖలు ఏర్పాటు చేశాయని ఈ అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకుని సందర్శించాలని ఈ మేళాకు హాజరయ్యే రైతులు ముందుగానే తమ పేర్లను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ దేశ్ముక్ చంద్రభూపాల్ రావ్, పార్టీ సీనియర్ నాయకులు బోయిని కృష్ణయ్య, సోమలింగం, అంబాదాస్, షర్ఫుద్దీన్, టి ఆర్ ఆర్ సోషల్ మీడియా కన్వీనర్ భీమ్ భాస్కర్, శివ కుమార్, గుండ బాలకృష్ణయ్య, తలారి నరసింహులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్... రైతు సదస్సుకు బయలుదేరిన ముజాహిద్పూర్ రైతులు.



# విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ప్లేట్ల పంపిణీ

- విద్యార్థులకు చేయూత అందించడం సంతోషంగా ఉంది
- హెడ్ కానిస్టేబుల్ మాలె రామచంద్రయ్య గౌడ్...



కుల్కచర్ల,నవంబర్ 28, ప్రజాజ్యోతి విద్యార్థులకు చేయూత అందించడం సంతోషంగా ఉందని హెడ్ కానిస్టేబుల్ మాలే రామచంద్రయ్య గౌడ్ అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో హెడ్ కానిస్టేబుల్ రామచంద్రయ్య గౌడ్ కుమారుడు నాగవర్షిత్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పసుల మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులకు పరీక్షా సమయంలో ఉపయోగపడే ఆల్ ఇన్ వన్ పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా వంతుగా విద్యార్థులకు సహాయం అందించడానికి ముందుంటామని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానానికి చేరుకుని పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు పాండురంగయ్య , పాఠశాల చైర్మన్ సుధా రాములు, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, సరిత, రుక్మిణి, శివశంకర్, శ్యాంసుందర్, యాదయ్య, మహమూద్, మాజీ సర్పంచ్ నరసింహులు, రఘు గౌడ్, జి ఆనంద్, కే రాంజీ, శంకర్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాములు, బాల చంద్రయ్య, బాలయ్య, మల్లయ్య ,కిష్టయ్య విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్... విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు అందజేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రామచంద్రయ్య గౌడ్.

# పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట

బషీరాబాద్ నవంబర్ 28 ప్రజా జ్యోతి

ఇంట్లో కుటుంబ సభ్యులు ఎదిరించి ప్రేమ వివాహం చేసుకున్న యువ జంట పోలీసులను ఆశ్రయించిన ఘటన బషీరాబాద్ ఎస్ఐ గఫర్ తెలిపిన వివరాల ప్రకారం 28 గురువారం రోజు బషీరాబాద్ లోని టాకీ తండాకు చెందిన ఠాకూర్ నాగుబాయ్ డాటర్ ఆఫ్ అశోక్ మరియు అదే గ్రామానికి చెందిన జాదవ్ శ్రీకాంత్ తండ్రి జాదవ్ కిషన్ అను ఇద్దరూ ప్రేమ వివాహం చేసుకొని బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కి వచ్చినారు. వారిని విచారించగా వాళ్లిద్దరు బషీరాబాద్ గ్రామంలోని టాకీ తండాకు చెందినవారు, ప్రస్తుతం ఇరు కుటుంబాలు బ్రతుకుతెరువు కోసం హైదరాబాద్ వెళ్లి గత నాలుగు సంవత్సరాలుగా అక్కడే నివసిస్తున్నారు. అయితే నాగు బాయ్ మరియు శ్రీకాంత్ లు గత రెండున్నర సంవత్సరాలుగా ఒకరినొకరు ఇష్టపడు తుండడం వల్ల వివాహం చేసు కుంటామని అమ్మాయి వాళ్ళ ఇంట్లో చెప్పగా వాళ్ళు ఒప్పుకోక పోవడంతో ఈనెల 25న ఉదయం 10 గంటల సమయంలో ఇంట్లో వాళ్లకు చెప్పకుండా నాగుబాయ్ తను ప్రేమించిన శ్రీకాంత్ తో కలిసి మెహిదీపట్నం వెళ్లి అక్కడ ఒక టెంపుల్ నందు వివాహం చేసుకొని అక్కడ్నుంచి పూణే వెళ్లిపోయి రెండు రోజులు అక్కడే ఉన్నారు. తర్వాత తమ తల్లిదండ్రులు తమ కోసం వెతుకుతున్నారు అని తెలిసి 28న బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు వచ్చి మేము మేజర్లు కావడం వలన మా ఇష్టపూర్వకం గానే వివాహం చేసు కున్నాము అని చెప్పడంతో ఇరు కుటుంబాల వారిని ఎస్ఐ పోలీస్ స్టేషన్ కు పిలిపించి మాట్లాడి కౌన్సిలింగ్ ఇవ్వగా, అమ్మాయి తరపున వాళ్ళు ఇట్టి వివాహానికి అంగీకరిస్తున్నాము, కానీ మాకు వాళ్లతో ఇకపై ఎలాంటి సంబంధం లేదు. మేము వాళ్ళ జోలికి వెళ్ళాము అని రాజీ పడి రాతపూర్వకంగా తెలియజేశారని ఎస్ఐ తెలిపారు .



# అణగారిన వర్గాల అక్షర దీపం మహాత్మ జ్యోతి రావు పూలే

KVPS జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్లయ్య

యాలాల్ నవంబర్ 28 ప్రజా జ్యోతి

ఈ రోజు వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతిని పురస్కరించుకొని KVPS ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా KVPS జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్లయ్య మాట్లాడుతూ భారతదేశం మనువాద చీకటి రాజ్యాంగంలో అణగారిన వర్గాలకు వెలుగుల బాటలు వేసిన గొప్ప సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే, ఈ దేశంలో బ్రాహ్మణ మనుస్మృతి స్త్రీలను దళితులను బహుజనులను బానిసలుగా చేసి, అక్షరానికి, ఆస్తికి, అన్నానికి, అనేక వివక్షలకు గురి చేసిన మనువాద మనుస్మృతిపై తిరుగుబాటు చేసి గెలిచిన గొప్ప త్యాగ శీలుడు, ప్రకృతిలో సగమైన స్త్రీని బానిసగా చేసిన బ్రాహ్మణ బానిసత్వం నుండి విముక్తి కై ఈ దేశంలో స్త్రీకి మొదటగా చదువు నేర్పాలని అది అతని ఇంటి నుండే ప్రారంభం కావాలని మొదటగా తన సతి అయిన అమ్మ సావిత్రిబాయి పూలే గారికి చదువు నేర్పి ఆమె ద్వారా భారత సమాజంలోని చీకటి గృహ నిర్బంధంలో ఉన్నటువంటి అన్ని వర్గాల స్త్రీలకు చదువు నేర్పి, బ్రాహ్మణ వర్గాల నుండి అనేక ఇబ్బందులు ఎదురైనా వారు ఎంచుకున్న మార్గాన్ని చేరుకున్నారు. ఈ దేశ మనువాద గోడలను కూల్చి నూతన సమాజానికి పునాదులు వేసిన జోతి రావ్ మహాత్మ పూలే గారని, అమ్మ సావిత్రి బాయ్ గారిని ఈ సమాజం ఎప్పటికీ మర్చిపోవద్దు. నూటికి 80 శాతం ఉన్న ఈ వర్గాలను నూట నలభై సంవత్సరాల క్రితం చైతన్యం వైపు నడిపిన పూలే దంపతుల మార్గాన్ని ఈ దేశ దళిత బహుజనులు ఇప్పటికీ చేరుకోలేకపోయారు. నూటికి 50% ఉన్నటువంటి బహుజనులు చట్టసభల్లో 50% రిజర్వేషన్ కొరకు పోరాటం చేయవలసి ఉంది, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే గారు చూపిన మార్గాన్ని ముందుకు తీసుకుపోవడానికి బహుజనుల అన్ని రకాల పోరాటాలకు (KVPS) కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మధు సూదన్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, కొంగి రవికుమార్, సత్య నారాయణ రెడ్డి. నర్సిములు, జోగు రమేష్, గజ్జెల. బాలయ్య ప్రవీణ్, ఉలెందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాజ్యోతి రేగోడ్ కేజీబీవీలో ముక్కిన కూరగాయలు

రేగోడ్ ప్రజా జ్యోతి :

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాలలో పిల్లల ఆహార మేను ఏర్పాటులో నాణ్యతలేని ముక్కిన కూరగాయలను వాడుతున్నారు... వివరాల్లోకి వెళితే రేగోడు మండల ఎంఈఓ గురునాథ్ గురువారం స్థానిక వైద్య సిబ్బంది కాంప్లెక్స్ హెచ్ఎం తో కలిసి కేజీబీవీ పాఠశాలను విజిట్ చేశారు. పాఠశాల ఫుడ్ ఐటమ్ స్టోర్ రూమ్ ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ గురునాథ్ మాట్లాడుతూ తనిఖీల్లో భాగంగా నాణ్యతలేని, కుళ్లిపోయిన కూరగాయలు స్టోర్ రూమ్ లో ఉన్నట్టు తెలిపారు. కాంట్రాక్ట్ పద్ధతిలో వారానికి ఒకసారి మెదక్ నుండి కూరగాయలు వస్తాయని వాటిని స్టోర్ చేయడం ఇబ్బందిగా ఉందని ఎస్ఓ స్వయంప్రభ తెలిపారని అన్నారు. వారానికి రెండుసార్లు కూరగాయలు వచ్చే విధంగా చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. తక్షణమే నాణ్యతలేని కూరగాయలను స్టోర్ రూమ్ నుండి తీసేయాలని వాటి స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కేజీబీవీ సిబ్బందికి తెలిపామన్నారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వ విద్య సంస్థల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ విషయంలో. మండలంలోని అన్ని ప్రభుత్వ విద్య సంస్థలో సైతం ఉన్నతాధికారులు సందర్శించి పరిస్థితిని సమీక్షించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆకస్మికంగా ప్రభుత్వ అధికారులు సైతం విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ ని అభినందించిన

-ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ



నారాయణఖేడ్:

మహారాష్ట్ర నాందేడ్ పార్లమెంట్ ఉపఎన్నికలో ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టి ఎంపీ అభ్యర్థి బలవంత్ రావు రవీందర్ చవాన్ గెలుపులో కీలక పాత్ర పోషించినందున గురువారం ఢిల్లీ లోని పార్లమెంట్ భవన్ లో ప్రియాంక గాంధీ, బలవంత్ రావు రవీందర్ చవాన్ గార్ల ప్రమాణస్వీకారం అనంతరం పార్లమెంట్ ఆవరణలో ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ నీ రాహుల్ గాంధీ అభినందించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ రానున్న రోజుల్లో పార్టీ తగిన తగిన సమయంలో పార్టీ గుర్తింపునిస్తుందని రాహుల్ గాంధీ అన్నారని షెట్కార్ తెలిపారు.

# CMRF చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్:

మండలంలోని ర్యకాల్ గ్రామానికి చెందిన గైని చంద్రమ్మ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 45,000 రూపాయల చెక్కును స్థానిక ర్యాకల్ వాస్తవ్యులు తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ అందజేసిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి. వారితోపాటు మాజీ సర్పంచ్ రాజు, భూమయ్య, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్ బీసీ సంఘం యువత తాలూకా అధ్యక్షులు దత్తుకురుమ, దస్తగిరి తదితరులు ఉన్నారు.

# వివిధ వరి రకాలపై అవగాహన

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)

కెవికే శాస్త్రవేత్త ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు సౌమ్య, లహరి, శ్రీజ, స్నేహ, శివాని గురువారం మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామ రైతులకు వివిధ వరి రకాలపై అవగాహన కల్పించారు. "దొడ్డురకం" బతుకమ్మ- 18047, రాజేంద్రనగర్-5, జగిత్యాల1 (24423), కూనవరం సన్నలు-118. "సన్న రకం" తెలంగాణ సోన-15048, కూనవరం రైస్-1(733), తెలంగాణ వరి-3(21078), కూనవరం వరి-2(1638) మొదలైన అనేక రకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు ఈ రకాలు కేవలం దిగుబడి పెంచడమే కాకుండా అగ్గితెగులు, ఉల్లికోడు, తెల్లదోమ ఇలాంటి మరెన్నో పురుగు మరియు వ్యాధులు తట్టుకునే శక్తి గలవని తెలియజేశారు.

# పేదలకు వరం సిఎం సహాయ నిధి

**- బి అర్ ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బత్తిని రాజు గౌడ్**

జగదేవపూర్: నవంబర్28 (ప్రజాజ్యోతి)

సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బత్తిని రాజు గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన చిగుళ్ల వాణి అనారోగ్యం కారణంగా కొద్ది రోజుల క్రితం హాస్పటల్ లో చేరారు. అధికంగా డబ్బులు ఖర్చు కాగా స్థానిక గ్రామ బి అర్ ఎస్ పార్టీ నాయకులు మండల యూత్ అధ్యక్షులు బత్తిని రాజు గౌడ్ సహకారం తో రాష్ట్ర మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగా వెంటనే స్పందించి సీఎం సహాయ నిధి కి అప్లై చేయగా సిఎం సహాయ నిధి నుంచి రూ. 19,500 మంజూరైన చెక్కును బత్తిని రాజు గౌడ్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మండల బి అర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బత్తిని రాజు గౌడ్ మాట్లాడుతూ సిఎం సహాయ నిధి పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ వ్యయంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ఎంతో మంది పేద ప్రజలకు చేకూరిందని అన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఏ ఒక్క హామీ కూడా నెరవేరాలేదని తెలిపారు. కాంగ్రెస్ మాటలే గాలి మాటలని మాటలు తప్ప చేతలు గాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో చెక్కల రాములు, రాగుల పెద్ది రాజు, చిక్కుడు నర్సింగరావు , బి మరి అశోక్, చక్కల కనకయ్య, గజం కనకరాజు, పర్వతాలు అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సర్వ జాతులకి రాజ్యంగమే ముఖచిత్రము

**-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దేశంలోనే గొప్పది**

**-తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

రాయపోల్ నవంబర్ 28 ప్రజా జ్యోతి

గజ్వేల్ నడిబొడ్డున ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ దినోత్సవాల లో భాగంగా మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గజ్వేల్ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పులమాల వేయడము జరిగింది అదేవిధంగా భారత రాజ్యాంగ పిటికను మిద ప్రమాణము చేయడము జరిగింది తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారు. మాట్లాడుతూ ప్రపంచము మొత్తమానికి భారతదేశము ఒక దిక్సూచి లాగా మారుతుంది అంటే దానికి ప్రధానకారణం బాబాసాహెబ్ వ్రాసిన భారత రాజ్యాంగమే అని సర్వజాతుల సమస్యలకు-భారత రాజ్యాంగం ముఖచిత్రమని అన్నారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుల బాటలో నడవాలని వారి అచారనే ముఖ్యము అని బాలబాలికల తప్పని సరిగా చదువుకోవాలి తద్వారా వారి కుటుంబానికి కాకుండా దేశానికి మెలి చేసినవల్లము అవుతాము అని వారు మాట్లాడటమే జరిగింది ఇట్టి కార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర దళిత బహుజన శక్తి అధ్యక్షులు దేవి రవీందర్ గారు, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజామౌళి గారు వాయిస్ చైర్మన్ జక్కి ఉద్దిన్ గారు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మదాసు శ్రీనివాస్ గారు, గజ్వేల్ మాజీ జడ్పీటీసీ బొల్లారం ఎల్లయ్యగారు , పంగా మల్లేశం గారు, అంబేద్కర్



సంఘం నాయకులు పొట్ట యాదగిరి గారు, అంబేద్కర్. సంఘము ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చిప్పాల యాదగిరి గారు, అభిన అంబేద్కర్ సంఘం నాయకులు బైరము శివకుమార్ గారు అంస ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బండారు దేవేందర్ జిల్లా నాయకులు సంబల యాదగిరి గారు, మాల మహానాడు జిల్లా నాయకులు గాలేంక శ్రీనివాస్, పాములపర్తి స్వామి ,మాల మహానాడు నాయకులు కప్ప భాస్కర్ వివిధ నాయకులు బెండ మధు , నూనె కుమార్ యాదవ్ , నరసింహ రెడ్డి , రాం చేంద్రము, నాయకులు నవాజ్ మీరా, శ్రీనివాస్ రెడ్డి ,దయాకర్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. జై భీమ్ లతో రాజ్యాంగం వర్ధిల్లాలి.

# ఆయిల్ పామ్ సాగు తో అధిక ఆదాయం

జగదేవపూర్ : నవంబర్ 28(ప్రజాజ్యోతి)



ఆయిల్ పామ్ సాగు తో అధిక ఆదాయం లభిస్తుందని మండల వ్యవసాయ అధికారి అన్నారు. మండలంలో ఇప్పటివరకు సుమారు 600 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగిందని అన్నారు. గురువారం జగదేవ్పూర్ గ్రామంలో ఆయిల్ పామ్ సాగు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సాగులో మెలకువలు పై రైతులకు అవగాహన కల్పించారు. మొదటి 3 సంవత్సరాల వరకు అంతర పంటల సాగుతో ఆదాయం సమకూరుతుందని, నాలుగో సంవత్సరం నుండి ఆయిల్ పామ్ గెలలు చేతికి వచ్చి ఆదాయం మొదలవుతుందని చెప్పారు. ఈ ఆయిల్ పామ్ సాగు లో చీడపీడల బెడద కూడా తక్కువేనని తెలిపారు. జగదేవపూర్ గ్రామంలో ఆయిల్ పామ్ తోటలో కంది అంతర పంటగా సాగు చేస్తున్న రైతు బీరోల్ల సైదులు గారి తోటను సందర్శించి తగు సూచనలు చేశారు. ఆయిల్ పామ్ సాగు ఆసక్తి ఉన్న రైతులు స్థానిక వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఖలీల్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ మధుకర్ రెడ్డి ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్.**



శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్, 28.

శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన ఎస్ ఐ మధుకర్ రెడ్డిని కలిసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ బ్లక్ ప్రసడెంట్ బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యషుడు మంతురి రమేష్, చెంది మాజీ సర్పంచ్ నారాయణ, మాజీ ఎంపీటీసీ జంగం వెంకటేష్, కామలయ్యగారి సత్యనారాయణ, కామలయ్య గారి వెంకటేష్, ముద్దగాల్ నర్సిములు, గ్రామ అధ్యక్షులు హన్మంత్ రెడ్డి, గేమసింగ్ నాయక్, గన్య నాయక్, బద్దు నాయక్, అజిజ్, కొత్తపేట సారా శివ రామ గౌడ్, ఉపసర్పంచ్ లచ్చులు, చింతకుంట శ్రీశైలం ముదిరాజ్, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వడ్డేపల్లి గ్రామంలో డ్రాగన్ ఫ్రూట్స్ పంట సాగును పరిశీలించిన

**-జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని సువర్ణ**



రాయపోల్ నవంబర్ 28 ప్రజా జ్యోతి



రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని సువర్ణ అన్నారు. బుధవారం రాయపోలు మండలం అంకిరెడ్డిపల్లి లో ఆయిల్ ఫామ్, వడ్డేపల్లి లో డ్రాగన్ ఫ్రూట్ తోటను సాగు చేస్తున్న బొనగిరి నాగరాజు తోటను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా ఆయిల్ ఫామ్ సాగు చేసే ఎస్సీ ,ఎస్టీ రైతులకు 100% , ఇతరులకు 90% సబ్సిడీపై డ్రిప్పు, మొక్కలను అందజేయడం జరుగుతుందన్నారు. ఎకరానికి నికరంగా ప్రతి సంవత్సరం 10 టన్నుల పామాయిల్ దిగుబడి వస్తుందన్నారు. 2025 జూన్ నాటికి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని ఫ్యాక్టరీ అందుబాటులోకి వస్తుందన్నారు. ఇప్పటివరకు సిద్దిపేట జిల్లాలో 11 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ తోటలో మూడు సంవత్సరాల వరకు అంతర్ పంటలు మొక్కజొన్న వేరుశనగ ఇతర పంటలను సాగు చేసి దిగుబడులు పొందవచ్చు అన్నారు. ఆమె వెంట ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ ఆంజనేయులు, ఉద్యాన అధికారి రమేష్ , రైతులు పాల్గొన్నారు.

# తొలి సామాజిక విప్లవకారుడు మహత్మ జ్యోతి రావు పూలే.

-పిల్లల చదువుకొరకు నడుం బిగించిన యోదుడు
-సమాజంలో అసమానతలను అంతమొందించటానికి పూనుకున్న పూలే.
-బిడిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి
-జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

రాయపోల్ నవంబర్ 28 ప్రజాజ్యోతి

దేశంలో కుల,మత వ్యవస్థల మూలంగా విద్యకు,సంపదకు,అధికారానికి దూరం చేసిన అనాగారిన వర్గాలకు,మహిళలకు హక్కుల కొసం పోరాటం నడిపిన తొలి సామాజిక విప్లవకారుడు మహత్మ జ్యోతి రావు పూలే అని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర దాసరి ఏగొండ స్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు లు అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో గురువరం నాడు గజ్వేల్ నియోజకవర్గం లో రాజిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల లో, పల్లెపాడు గ్రామంలో మహత్మ జ్యోతి రావు పూలే 134వ వర్ధంతి ని పూరష్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి, బ్యాగరి వేణు మాట్లాడుతూ పూలే గులాంగిరి అనే పుస్తకం వ్రాసి ప్రజల్లో చైతన్యం కల్పించరన్నారు.తన సతిమణి సావిత్రి బాయు పూలేకు చదువు నేర్పించి మెట్ట మెదటి సారి బాలికలకు పాఠశాల లు ప్రారంభించి విద్యానందించి చరిత్ర సృష్టిం చారన్నారు. వారు సామాజానికి చేసిన సేవలను పూస్తకాల రూపంలో చదివిన బాబా సాహెబ్ అంబేద్కర్ గారు తన గురువుగా ఎంచుకున్నరన్నారు.డిబిఎఫ్ అధ్వర్యంలో నవంబర్ 26 నుండి జనవరి 26 వరకు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారొద్యమం నిర్వహిస్తున్నం అన్నారు ఇందులో సమాజ మార్పు కొరే వారందరహ బాగసామ్యులు కావాలని పిలుపునిచ్చారు. సామాజంలో ప్రతి ఒక్కరు పూలే గారి బాటలో నడవాలని సూచించారు. మహనీయిదు జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి




పూలే కళలుకన్న విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. కోమురాం భీం అసిఫా బాద్ జిల్లా గిరిజన వాంకిడి శైలజ మరణం మరవకముందే నల్గొండ జిల్లాలో గురుకుల విద్యార్థి నవీన్ మారణం,నారయణపేట్ జిల్లా మాగనూర్ గురుకుల పాఠశాలలో మూడు సార్లు ఫుడ్ ఫాయిజన్ ,జగిత్యాల,కరీనంగర్ విద్యార్థులు మద్యాహ్న బోజనం తినమని కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించటం చూస్తూంటే మహనీయిల కలలు సార్థకతం చేసుకునేదెప్పుడన్నారు. యాదాద్రి బొనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాదిరిగా అధికారులందరు హస్టల్ నిద్ర చెపట్టి సమస్యల పరిష్కారం కొసం నడుంబిగించాలన్నారు. ఒకవైపు గురుకుల పిల్లల వరస సంఘటనలు జరుగుతుంటే సిబ్బందిని సక్కబెట్టాల్సింది పొయి బయటిపుడ్ తినడం వల్ల ఫాయిజన్ అయిందని మంత్రి హెూదాలో ఉన్న కొండసురేఖ మాట్లాడం చూస్తుంటే హస్టల్ సిబ్బందికి విద్యార్థుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదొ అర్థమవుతుందన్నారు.మాజీ గురుకుల ప్రిన్సిపాల్ సెక్రెట్రి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సారద్యంలో ఐదుగురు సబ్యులతో ఎసిన కమిటి గురుకులాల సమస్యలను రాజకీయంగా వాడుకొకుండా వాస్తవాలను వెలికితీసి విద్యార్థులకు న్యాయం జరిగే విదంగా చూడలన్నారు.

# బహుజన జీవితాల్లో తొలివెలుగు మహాత్మ జ్యోతిరావు పూలే

రాయపోల్ నవంబర్ 28 ప్రజా జ్యోతి

బహుజనుల జీవితాల్లో తొలి వెలుగులు నింపిన వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మహాత్మా జ్యోతిరావు పూలే చీకటిని తరిమే వెలుతురు సామాజిక శాస్త్రవేత్త అన్నారు. సామాజిక అసమానతల్లో నలిగిపోతున్న బతుకుల్లో విద్య ద్వారా కొత్త వెలుగులు నింపిన మహానీయుడు అన్నారు. అగ్రవర్ణాల ఎదురుగా నిల్చోవడానికే సాహసించని జాతిలో పుట్టిన తరతరాలుగా తమను అణచివేస్తూ, చదువుకోకుండా




అడుగడుగునా కుట్రలు సాగించిన కులాధిపత్యాన్ని కూకటివేళ్లతో పెకిలిం చేందుకు తన జాతిని అక్షరా స్యులుగా మలిచిన వైతాళికుడు. దళితులనే అణచివేయబడ్డ వర్గాలను తమ బానిసలుగా మార్చుకున్న తీరును పూలే తన కండ్లారా చూశారు. జ్యోతిరావు పూలే కాలం నాటికి దేశంలో ఇదే పరిస్థితి కొనసాగింది. బ్రాహ్మణీయ ఆధిపత్య భావజాలాన్ని సమాజం నుంచి పారదోలేందుకు తన జాతిని చైతన్యవంతంగా తీర్చిదిద్దేందుకు తన జీవితాన్నే ధారపోసిన త్యాగధనుడు పూలే అన్నారు. ఆ యోధుడు సాగించిన పోరాటాన్ని బహుజనులను అక్షరాస్యులుగా చైతన్య వంతులుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేశారు. దేశంలో 85 శాతంగా ఉన్న బహుజనులు నేటికీ వంద శాతం అక్షరాస్యతకు చేరుకోలేక పోయారు. దేశానికి సంపదను అందిస్తూ కడుపునిండా తిండికి నోచుకోలేక ఆగర్భ దారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతోంది ఈ జాతి. రాజ్యాంగం కల్పించిన అనేక హక్కులు కూడా ఈ జాతికి పూర్తిగా తెలియదంటే అతిశయోక్తి కాదు. దేశానికి ప్రథమ పౌరుడైన రాష్ట్రపతి సైతం గర్భగుడిలోకి అడుగు పెట్టేందుకు గజగజ వణికిపోయే పటిష్టమైన వ్యవస్థను రూపొందించింది హైందవ సంస్కృతి. బహుజనులు రాజకీయ అధికారం పొందాలన్నా, కులాధిపత్యాన్ని తరిమి కొట్టడమే ఏకైక పరిష్కారం.అప్పుడే తరతరాలుగా అణచివేతకు గురవుతూ వస్తున్న అణగారిన వర్గాలు విద్యావంతులై, అధికారంలో భాగస్వాములై సమాజంలో సమానత్వాన్ని పొందగలు గుతారని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు బ్యాగరి నవీన్, విజ్ఞాన్, చాణక్య, నిఖిల్, వెంకటేష్, కనకయ్య, రాజు, యాదగిరి, శ్రీకాంత్, చంద్రయ్య, బాలయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచదారతో 10అడుగుల అద్భుత శివలింగం ఆవిష్కరణ

-భక్తితో సాధించనిది ప్రపంచంలో ఏదీ లేదు
-భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



రాయపోల్ నవంబర్ 28 ప్రజా జ్యోతి

శివునికి ఇష్టమైన కార్తీకమాసం పురస్కరించుకొని పంచదారను ఉపయోగించి 10అడుగుల పొడవుతో శివలింగం, త్రిశూలం , నాగ దేవత, పరమేశ్వరుని చిత్రాలను అత్య అద్భుతంగా రూపొందించి రామకోటి కార్యాలయంలో గురువారం నాడు ఆవిష్కరించి ప్రత్యేకంగా పూజించి తన భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతునికి ప్రసాదంగా ఉపయోగించే పంచదారతోనే చిత్రాన్ని వేషానన్నాడు. సృష్టి లయకారకుడు పరమశివుడన్నాడు. కార్తీకమాసం అంతా భక్తులు శివుని సేవలో గడుపుతారన్నారు. భక్తితో సాధించనిది ప్రపంచంలో ఏదీ లేదన్నారు.

## దిలావర్ పూర్ రైతుల స్ఫూర్తితో పోరాటం..

-ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాన్ని రద్దు చేయాలి
-స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర సభ్యుడు బొర్ర సురేశ్

చిన్నకోడూర్,నవంబర్ 28( ప్రజా జ్యోతి):



జిల్లా కేంద్రంలోని పంటలపై, భూమి, భూగర్భ జలాలపై ప్రభావం చూపి మానవ మను గడను ప్రశ్నార్థకంగా మార్చే ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాన్ని ఆదిలాబాద్ జిల్లా రైతుల పోరాట స్ఫూర్తితో రద్దు చేయాలని ప్రభు త్వాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యవర్గ వర్గ సభ్యుడు బొర్ర సురేశ్ కుమార్ మాట్లాడుతూ రైతాంగానికి పిలుపునిచ్చారు.శనిగరం ప్రాజెక్టు సాగు నీరుతో సాగుతున్న మండలంలోని పోతారం, నర్సింహుపల్లి, ముత్తన్నపేట, దాచారం, బెజ్జంకి క్రాసింగ్, గుగ్గీల్ల గ్రామాల్లోని భూములు సారవంతం కొల్పోయి పంటలు, భూగర్భ జలాలు, పర్యావరణం మీద ప్రభావం చూపి విషం చిమ్మడానికి తిమ్మాయిపల్లి, నర్సింహుపల్లి గ్రామాల్లోని ఇథనాల్ పరిశ్రమలు సిద్ధమవుతున్నాయని..ఇప్పటికైనా అయా గ్రామాల రైతాంగం పోరాట పటిమను ప్రదర్శించి పరిశ్రమ నిర్మాణాలను ప్రభుత్వం రద్దు చేసే వరకు ఉద్యమించాలి. ప్రజల జీవనానికి ముప్పుగా మారనున్న ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాలను రద్దు చేసేంత వరకు స్వేరోస్ నెట్ వర్క్ అధ్వర్యంలో పోరాటానికి ప్రణాళిక రూపొందిస్తు న్నామని మండలం లోని అయా రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు, రైతాంగం కలిసి రావాలని కోరారు.

## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దు

**-భవన నిర్మాణ కార్మిక సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోతరాజు రమేష్**

**చిన్నకోడూర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి):**

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాల ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను భవన నిర్మాణ కార్మికులను కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోతరాజు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డ్ ద్వారా నేరుగా అందించాలి .1996 చట్టం ప్రకారం భవన నిర్మాణ కార్మిక కేంద్ర చట్టాలను రాష్ట్రంలో వెల్ఫేర్ బోర్డ్ కార్మిక సంఘం కమిటీ నియమించాలి. నిధులను దుబార చేయకుండా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ కోసం ఖర్చు చేయాలి. 60 ఏళ్లు నిండిన ప్రతి కార్మికునికి పెన్షన్ , ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్, ప్రమాదవశాత్తు 10 లక్షల రూపాయలు, దాన సంస్కారాలకు గత ప్రభుత్వం కానుక లక్ష రూపాయలు పెంచింది ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్న మన్నారు.

## జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివి



**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయులలో మహాత్మ జ్యోతిబాపూలే ఎంతో ముఖ్యుడని బీసీ, దళిత సంఘాల నాయకులు వెంకట్, నవీన్ గౌడ్ అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం, దళిత సంఘాలు, కార్మిక సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్షత లేని సమాజం కోసం జ్యోతిబాపూలే చేసిన కృషి వెలకట్టలేనిది అన్నారు. మహిళలు కూడా విద్య నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తించి వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడు పూలే అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాల సాధన సాధన దిశగా ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్, నరసింహులు, పాపయ్య, కిరణ్, సంతోష్, సుమన్, శ్రీనివాస్, రాజు, భార్గవ్, ప్రభు పలువురు పాల్గొన్నారు

## దేశిటిక్యాల పాఠశాలకు బెంచీల వితరణ



**నాగర్ కర్నూల్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని దేషి టిక్యాల యుపిఎస్ పాఠశాల పూర్వ విద్యార్థి దూరెడ్డి లక్ష్మారెడ్డి దంపతులు తన తండ్రి కీర్తిశేషులు దూరెడ్డి జంగి రెడ్డి జ్ఞాపకార్థం పాఠశాలకు 28 డ్యూయల్ డెస్క్ బెంచీలను వితరణ చేసారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు శారద, శ్రీనివాస్ రెడ్డి, విద్యర్తుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)

**చేర్యాల ప్రజాజ్యోతి**



విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఏఐఎస్ఎఫ్ అని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ అన్నారు గురువారం రోజున ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల సమితి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక గౌతమి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా నరేష్ మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలో విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించడంలో ముందుందని భారత దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని తెలియజేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వాలు విద్యారంగాన్ని గాలికి వదిలేయడం వల్ల అనేక సమస్యలకు నిలయంగా విద్యారంగం ఉందని ఈ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని అన్నారు దాదాపు వేలకోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని వీటన్నిటిని ప్రతిఘటించడం కోసం ఏఐఎస్ఎఫ్ విద్యార్థులను సంఘటితం చేసి ఉద్యమాలకు సిద్ధం చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీలలో డిగ్రీ కళాశాలలో జూనియర్ కళాశాలలో ప్రభుత్వ పాఠశాలలో అనేక రకాల సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వీటన్నిటిని ప్రభుత్వం సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వ గురుకులాలలో విద్యార్థులు తినే ఆహారం కలుషితం కావడం వల్ల ఇటీవల చాలామంది విద్యార్థులు అస్వస్థకు గురై పదుల సంఖ్యలో విద్యార్థులు మరణించిన ప్రభుత్వానికి చలనం లేదని హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కనీసం ఫెలోషిప్ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం అదేవిధంగా పిజీలు డిగ్రీలు చదువుతున్న విద్యార్థులకు రియంబర్స్మెంట్లు స్కాలర్షిప్లు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని తెలియజేశారు ఈ సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ఏఐఎస్ఎఫ్ గా విద్యార్థులను సంఘటిత పరి ఉద్యమాలకు సిద్ధం చేసే విధంగా కార్యరూపం తీసుకువస్తామని హెచ్చరించారు ఇప్పటికైనా ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడం కోసం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఆకుల శిరీష జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్కే యాసిన్,ఎద్దు కార్తీక్,ఇప్ప కాయల మౌనిక,పుల్లని అఖిల,కొడకండ్ల అనూష, మహమ్మద్ నుమన్,స్వర్గం ప్రణయ్ సాయి, ఉప్పరపల్లి పూజ ,తేలు వైష్ణవి, గిరుకా అభినవ్,ప్రణయ్, కొలుపుల మమత,అవినాష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యతోనే అభివృద్ధి సాధ్యం

**-సుదీర్ఘకాలం పని చేయడం సంతృప్తినిచ్చింది**

**-డిఇఓ గోవిందరాజులు**

**నాగర్ కర్నూల్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి)**



నాగర్ కర్నూల్ జిల్లాలో సుదీర్ఘకాలం పనిచేయడం సంతృప్తినిచ్చిందని బదిలీపై వెళ్తున్న డీఈఓ గోవిందరాజులు అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాధికారి బాధ్యతల నుండి జిల్లా కలెక్టర్ భదావత్ సంతోష్కు కలిసి రిలేవయ్యారు. డి ఈ ఓ కార్యాలయ సిబ్బంది వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తికి మెరుగైన విద్య అందినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యా పరిరక్షణ కోసం తనతో పాటు కృషి చేసిన జిల్లా ఉపాధ్యాయులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నాన్నారు. ఇక్కడ పనిచేసే అవకాశం రావడం సమర్థవంతంగా సుదీర్ఘకాలం డిఇఓగా పనిచేసే మధుర స్మృతులతో బదిలీపై వెళ్లడం ఆనందంగా ఉందని ఉపాధ్యాయులకు కార్యాలయ సిబ్బంది రానున్న రోజుల్లో జిల్లా ఉపాధ్యాయులకు మరింత ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. జిల్లా పరిధిలో పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర ఉమ్మడి జిల్లాలో అత్యుత్తమ స్థానాలు సాధించడం పలు ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు రూపొందించిన సైన్స్ కార్యక్రమాలు జాతీయస్థాయిలో గుర్తింపు తేవడం బదిలీలు, పదోన్నతులు, డీఎస్సీ నియామకాలు పాదదర్శకంగా చేపట్టడం లాంటి ఎన్నో కార్యక్రమాలు తనకి ఎంతోగానో సంతృప్తిని ఇచ్చాయని అన్నారు. అధికారులు, మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు, విద్యార్థులకు డీఈవో కృతజ్ఞతలు తెలిపారు.

## రామాలయంలో కార్తీక త్రయోదశి ప్రత్యేక పూజలు





**నాగర్ కర్నూల్,నవంబర్ 28 (ప్రజాజ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకుని గురువారం పరమశివునికి రుద్రాభిషేకం,నందీశ్వర స్వామీజీ అభిషేక పూజలు, దత్తాత్రేయ స్వామికి పంచామృ తాభిషేకం అష్టోత్తర నామ అర్చనలు ప్రత్యేక పూజలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కందాడై శ్రీనివాసచార్యులు, కరుణ శ్రీ, రామాలయ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, శారద, రాగిశెట్టి పుల్లయ్య, బాలసాగర్, మన్యపు రెడ్డి, నాగరాజు, రవీందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలను త్వరగా సిద్ధం చేయాలి

**-గ్రామీణాభివృద్ధి అధికారి చిన్న ఓబులేసు**

నాగర్ కర్నూల్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి)

నర్సరీలను త్వరగా సిద్ధం చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి చిన్న ఓబులేసు అన్నారు.గురువారం తాడూరు, కల్వకుర్తి, వంగూరు మండలాలలోని గ్రామాలలో నర్సరీ మరియు వల్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి పలు సూచనలు చేశారు.తాడూరు మండల పరిధిలోని గుంతకోడూరు, మేదిపూర్, ఆకు నెల్లికుదురు గ్రామాల నర్సరీలలో నింపుతున్న బ్యాగులను పరిశీలించి మట్టిలో ఎర్రమన్ను మరియు ఎరువు గులికలు గమ్మగ్జిన్ మోతాదులో కలిపి బ్యాగులను నింపి, అనాణ్యమైన విత్తనాలను బ్యాగులలో నింపాలని మరియు మట్టి నింపిన బ్యాగులకు నీళ్లు పోయాలని నర్సరీకి సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.కల్వకుర్తి మండలంలోని తాండ్ర నర్సరీని సందర్శించి త్వరగా బ్యాగ్ ఫీలింగ్ పూర్తి చేసి బ్యాగులలో నాణ్యమైన విత్తనాలను నాటాలన్నారు.వంగూరు మండలంలోని



కొండారెడ్డిపల్లి గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వడ్ల నాణ్యతను పరికరాలను పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.డిఆర్డిఏ వెంట ఏపీవో సిద్ధార్థ, నాగర్ కర్నూల్ సురేష్,వెలుగు ఏపిఎం, సీసీలు, వివిధ గ్రామాల క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి

నాగర్ కర్నూల్ నవంబర్ 28( ప్రజా జ్యోతి ప్రతినిధి)

మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా గురువారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ బిజెపి ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వివిధ ప్రజాసంఘాల,రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళో ద్ధరణకు జీవిత చరమాంకం వరకు కృషి చేసిన గొప్ప మహనీయుడు అని, కొనియాడుతూ 1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసిన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాలకు చివరిగా తన భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందారని పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించరాని అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడని మరియు విద్య యొక్క



విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా పూలే అని కొనియడడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగో ప్రదీప్ కుమార్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, పాకిర స్వామి, బిజెపి నాయకులు యశ్వంత్ కుమార్ కాళ్ళ నవీన్ కుమార్, హుస్సే నయ్య, శేఖర్, అబ్బాసలి వెంకటయ్య, టైగర్ నరసింహ, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

**-బీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్**

నాగర్ కర్నూల్,నవంబర్ 28 (ప్రజా జ్యోతి)

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని ఉమ్మడి పాలమూరు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ అన్నారు.జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్. కాళ్ళ ని రంజన్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సాధారణ బిసి కుటుంబంలో జన్మించి బడుగు బలహీన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేసి వారి జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడని అన్నారు.కుల వివక్షత



నిర్మూలించడం అంటారని తనం అస్పృశ్యతల నిర్మూలించడం బాలికల విద్యా, రైతుల ఉద్యమాలు ఇలా ఎన్నో సామాజిక ఉద్యమాలు చేసి సమాజంలో సమానత్వం కోసం కృషి చేశాడని సతీ సహగమనం చట్టం తీసుకురావడంలో రాజా రామ్మోహన్ రాయ్ సతీసహగమ రాయతీతో పాటు కీలకపాత్ర పోషించాడని అదేవిధంగా వితంతు పునర్వివాహ చట్టం 1856 జూలైలో 25న రావణంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. రాజకీయాలకు అంటరాని వారిగా ఉన్న బీసీలు చైతన్యమై మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ప్రతి రంగంలో సమాజ వాటా కోసం చైతన్యమై తమ వాటా పోరాటం చేసి సాధించాలని బీసీలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కుంభ మల్లేష్ గౌడ్,అడ్వకేట్ శ్రీనివాసులు, పద్ధతి శ్రీనివాసులు, నిరంజన్ యాదవ్,గంగోజి,మౌలానా పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కురుమయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



నాగర్ కర్నూల్,నవంబర్ 28 (ప్రజా జ్యోతి)

బిజినపల్లి మండల పరిధి లోని నంది వడ్డేమాన్ గ్రామంలో ఆటో డ్రైవర్ వేముల కురుమయ్య గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా శెట్టి రాజేశ్, విష్ణువర్ధన్ రెడ్డి కురుమయ్య కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్తులో కూడా కురుమయ్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు.

## నారాయణపేట జిల్లా నూతన డీఈవోగా బాధ్యతలు స్వీకరించిన

**-డాక్టర్ ఎం.గోవిందరాజులు**



నారాయణపేట జిల్లా ప్రజాజ్యోతి నవంబర్ 28:

నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారిగా డాక్టర్ యం గోవింద రాజులు గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. గురువారం సాయంత్రం నారాయణపేట కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం డీఈఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఈఓ డాక్టర్ యం గోవింద రాజులకు కార్యాలయ పర్యవేక్షకులు నరసింహ రెడ్డి, సెక్టోరియల్ అధికారులు, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కార్యాలయ అధికారులు సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల డీఈవోగా పని చేస్తూ బదిలీ పై నారాయణ పేట జిల్లాకు డీఈవోగా వచ్చారు.

## ఓటు వజ్రాయుధం లాంటిది

**-నోడల్ అధికారి వెంకటరమణ**

నాగర్ కర్నూల్ నవంబర్ 28 (ప్రజా జ్యోతి)

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని 18 సంవత్సరాల నిన్నే నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ మోడల్ అధికారి వెంకటరమణ అన్నారు.గురువారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదుపై అవగాహన కల్పించేందుకు డిఆర్డిఇ అధికారులు నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులతో కలిసి రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ 18 ఏళ్ల వయస్సు పైబడిన యువకులు, ఓటు హక్కును పొందాలని ఓటు అనేది వజ్రాయుధమని ఓటు హక్కును రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ తహసీల్దార్ త బిత, ఎంపీడీవో కోటేశ్వర్, భాస్కర్ రెడ్డి, డిఆర్డిఏ అరుణదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్య అన్నదానం కొరకు విరాళం అందజేత



నాగర్ కర్నూల్ నవంబర్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని రంగాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీశైలం ఉత్తర ద్వారకంగా భాసిల్లుతున్న ఉమామహేశ్వర క్షేత్రానికి గురువారం నిత్య అన్నదానం కొరకు కీర్తిశేషులు అమృతం మరియు కమల ఆచార్య డిండి వాస్తవులు వారి జ్ఞాపకార్థం కుమారుడు కోడలు కాసుల వెంకట చారి ధర్మపత్ని శోభారాణి అన్నదానం కొరకై 25వేల 116 రూపాయలు ఆలయ ఈవో శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమామహేశ్వర క్షేత్రం ఎంతో అభివృద్ధి చెందిందని భక్తుల కొరకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఆలయ ఈవో సిబ్బంది విరాళం అందజేసిన వారి కి ప్రత్యేక సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి

-ఘనంగా 134 వ వర్ధంతి వేడుకలు



నాగర్ కర్నూల్ నవంబర్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

సమాజంలో ప్రతి ఒక్కరు జ్యోతి రావు పూలే ఆశయాలను కొనసాగించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించే విధంగా జీవనం కొనసాగించాలని కారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా పదాధికారులు మరియు పాలమూరు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, రమేష్, కిరణ్ కుమార్ రెడ్డి, కిషన్ మోర్చా రాష్ట్ర సభ్యులు బాలకృష్ణ, వివిధ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కొంగళి శ్రీకాంత్ , బీజేవైఎం పల్లె తిరుపతి , ఓబీసీ యాదయ్య, మాజీ మహిళా మోర్చా పద్మా నీరజ, జడ్చర్ల మండల రూలర్ అధ్యక్షులు రమేష్ ,జడ్చర్ల టౌన్ అధ్యక్షులు నాగరాజు, వాప్పేడ్ మండల అధ్యక్షులు రాజు, జడ్చర్ల రూలర్ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సద్గురు సాయినాథ ఏకశిలా మందిరంలో సీసీ కెమెరాలు ప్రారంభం

- సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్సై చంద్ర సింగ్
- సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం
- కెమెరాలు ఏర్పాటుచేసిన ఆలయ చైర్మన్ వేణుగోపాలరావుకు అభినందనలు



యాచారం, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):

శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని ఎస్సై చంద్ర సింగ్ అన్నారు. భక్తుల పాలిట కొంగుబంగారంగా వెలసిన సద్గురు సాయినాథ ఏకశిలా మందిరం ఖానాపూర్ నందు ఆలయ చైర్మన్ వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సీసీ కెమెరాలను ఎస్ఐ ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడారు. దేవాలయాలపై సంఘ విద్రోహ శక్తులు అకృత్యాలకు పాల్పడుతున్నారని ఈ క్రమంలో వారి జరిగే దొంగతనాలను, దుష్టశక్తుల అరాచకాలను నియంత్రించడంలో సీసీ కెమెరాలు దోహదపడతాయన్నారు. అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ను ఏర్పాటుచేసిన ఆలయ చైర్మన్ వేణుగోపాలరావును అభినందిస్తున్నామన్నారు.అనంతరం పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మందిర నిర్వాహకులు ఆముదాల యాదగిరి డొంకెన్ గోపి గౌడ్ ప్రేమ లత, ఏఎస్ఐ జంగయ్య భద్రమోని శ్రవణ్ కుమార్, ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండగని విజయవంతం చేద్దాం సర్దార్ మార్కెట్ కమిటీ కార్యదర్శి సుజాత

షాబాద్ ప్రజాజ్యోతి నవంబర్ 28

చెలో మహబూబ్ నగర్ మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్ లో ఈ నెల తేదీ 28/11/2024నుండి 30/11/2024 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతు పండగ నిర్వహించబడినని సర్దార్ నాగర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి సుజాత తెలిపారు. ఈ సంవత్సరం ప్రభుత్వం విజయవంతంగా రైతు సంక్షేమం కోసం వివిధ పథకాలు మరియు కార్యక్రమాలు నిర్వహించి రైతుల అభివృద్ధికి తోడ్పడినందుకు రైతులతో కలిసి ఈ రైతు పండుగను జరుపుకుంటున్నారు ఈ రైతు పండుగలో ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానమును పెంపొందించి అనేక ప్రదర్శనలు ఉంటాయి.ప్రభుత్వం రైతుల కొరకు చేపట్టే సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు గురించి అవగాహన కల్పిస్తారు. కాబట్టి షాబాద్ మండలం మరియు పరిసర ప్రాంతాలలో అన్ని రంగాల రైతులు పెద్ద ఎత్తున రైతు పండుగ ఉత్సవాలకు తరలి వెళ్లి విజయవంతం చేయాలని కార్యదర్శి కోరారు...



# బిల్లులు విడుదల చేయకుండా వంట వండడం ఎలా..

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్, బ్రహ్మయ్య
- ఎంఆర్సి వద్ద మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా
- బిల్లులు రాకపోయినా వంట వండాలని ఒత్తిడి
- కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లను నెరవేర్చాలి




యాచారం, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):

మధ్యాహ్న భోజన కార్మికులకు నెల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి విద్యార్థులకు వంట వండి పెడుతున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి జగదీష్ పి బ్రహ్మయ్య అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ వద్ద నిరసన వ్యక్తం చేసి ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్మికులు అప్పులు తెచ్చి వంట వండడంతో వారంతా అప్పుల పాలవుతున్నారని తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ చార్జీలు పెంచడం లేదన్నారు. మరోపక్క కార్మికుల జీతాలు పెరగకపోగా ఉన్న జీతాలు నెలల తరబడిగా పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. కార్మికులు జీతాలు, బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని కార్మికుల న్యాయబద్ధమైన అన్ని డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. లేని క్రమంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. ధర్నాలో మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏ జంగయ్య, వ్యకాసం మండల అధ్యక్షులు కే జంగయ్య, యూనియన్ మండల కార్యదర్శి డి పద్మ ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# అపోలో హాస్పిటల్స్ అరుదైన రికార్డు

**- 24 రోజుల్లో 25 క్లిష్టమైన స్లీప్ డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ శస్త్రచికిత్సలు**

**- ఒకే రోజు రెండు శస్త్రచికిత్సలు - 24 గంటలలో డిశ్చార్జి కూడా**



**శేరిలింగంపల్లి,నవంబర్ 28 (ప్రజాజ్యోతి):**

అపోలో హాస్పిటల్స్ అరుదైన రికార్డు సృష్టించింది. 24 రోజుల్లో 25 క్లిష్టమైన స్లీప్ డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ శస్త్రచికిత్సలు చేసింది. ఒకే రోజు రెండు శస్త్రచికిత్సలు చేయడం ప్రపంచంలోనే అరుదైన ఘనతగా చెప్పవచ్చు. అది కూడా 24 గంటలలో డిశ్చార్జితో.డాక్టర్ ధనుంజయ రావు గింజుపల్లి ఆధ్వర్యంలో ఈ రికార్డు స్థాయి శస్త్రచికిత్సలు జరిగాయి.ఈ మేరకు జూబ్లీహిల్స్ లోని అపోలో మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ గింజుపల్లి ధనుంజయ రావు మాట్లాడుతూ మూమెంట్ డిసార్డర్స్ వంటి పార్కిన్సన్స్ వ్యాధి, ఎసెంషియల్ ట్రెమర్స్, డిస్టోనియా లాంటి వ్యాధులు ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మందిని ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. భారతదేశంలో ఈ వ్యాధుల సంఖ్య అధికంగా ఉన్నాయన్నారు.పార్కిన్సన్స్ వ్యాధి దేశంలో పది లక్షల మందికి పైగా ప్రభావితం చేస్తుందన్నారు.ఇది భారతదేశాన్ని న్యూరాలజికల్ వ్యాధుల ప్రధాన కేంద్రంగా మార్చుతుందని చెప్పారు. దీనిని నివారించేందుకు అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ ఫాస్ట్ ట్రాక్ డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (డీబీఎస్) శస్త్రచికిత్సను ప్రవేశపెట్టిందని తెలిపారు.ఇందులో ప్రత్యేకమైన అస్లీప్ డీబీఎస్ శస్త్రచికిత్స అందుబాటులో ఉందన్నారు. ఇది కచ్చితత్వం, రోగులకు సౌలభ్యంతో విప్లవాత్మకంగా నిలుస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ తెలంగాణ రీజియన్ సీఈవో వీ తేజస్వి రావు మాట్లాడుతూ ఈ ఫాస్ట్ ట్రాక్, స్లీప్ డీబీఎస్ శస్త్రచికిత్సతో అపోలో వైద్యరంగంలో కొత్త ప్రమాణాలను సెట్ చేసిందన్నారు. కచ్చితత్వం, వినూత్నత, దయతో కూడిన పరిష్కారాలు అందిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. వరల్డ్ మూమెంట్ డిసార్డర్ డేను నవంబర్ 29న జరుపుతారన్నారు. అపోలో హాస్పిటల్స్ ఈ రంగంలో ఆవిష్కరణలకు మార్గదర్శిగా నిలుస్తుందని చెప్పారు. రోగులకు ఆశలను కలిగిస్తూ,చికిత్సా ఫలితాలను మెరుగు పరుస్తుందని తెలిపారు. అపోలో హాస్పిటల్స్ ఈ రోగులకు అద్భుతమైన సంరక్షణ అందించడంలో ముందు ఉందన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ



**శామీర్ పేట్ , నవంబర్ 28(ప్రజాజ్యోతి)**

అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మహా పడిపూజ వైభవంగా జరిగింది. గురువారం మండల కేంద్రం మూడుచింతలపల్లి కి చెందిన చెక్కల సుదర్శన్ స్వామి 18వ మహా పడిపూజను కన్నుల పండువగ, అంగరంగ వైభోగంగా జరిపారు. సుదర్శన్ గురుస్వామి 18వ మహా పడిపూజను సత్యం గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. సుదర్శన్ స్వామి 18 వ మహా పడిపూజ సందర్భంగా 18 కలిశాలలో మాల ధారణ స్వాములు గంగాజలం తీసుకువచ్చి సుదర్శన్ స్వామికి అభిషేకం చేశారు. జెడల రమేష్ భజన మండలి ఆధ్వర్యంలో ఆలపించిన భక్తీ గీతాలు అయ్యప్ప స్వాములను ఆకట్టుకున్నాయి. వివిధ మండలాలకు చెందిన అయ్యప్ప మాల ధారణ స్వాములు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలో పాల్గొన్నారు. అయ్యప్ప మాల ధారణ స్వాములతో పాటు అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారి పూజను తిలకించారు.

# కొండాపూర్ ప్రభుత్వ స్కూల్లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలిస్తున్న

**- ఏఐఎస్ఎఫ్ నాయకులు టి నితీష్ జె ధర్మ తేజ**



**శేరిలింగంపల్లి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు. మధ్యాహ్న భోజనం చేయాలంటే వణుకుతున్నారు. నాణ్యతలేని భోజనం తిన్న తర్వాత వాంతులు విరోచనాలు హాస్పిటల్ పాలు కావడం.మనం రోజు చూస్తూనే ఉన్నాం.నాణ్యత కలిగినటువంటి భోజనం అందించాలని. పౌష్టికాహారం నిండుగా ఉండాలని. గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని కొండాపూర్ హై స్కూల్ ను. మధ్యాహ్న భోజనం. తిని పరిశీలించిన. ఇంకా మెరుగు పరచాలని . ప్రిన్సిపాల్ ని కోరడం జరిగింది. పిల్లలతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలని భోజనం తయారీ కాంట్రాక్ట్స్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో. టి గణేష్. ఎస్ కిరణ్జే. ఎన్. గణేష్ నాయక్ జె.చింటూ తదితరులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# డేటా ఎంట్రీ పక్కాగా చేయాలి

**- జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి**

**- చేవెళ్లలో ఎంపీడీవో కార్యాలయంలో డేటా ఎంట్రీని పరిశీలించిన జడ్పీ సీఈవో**





**చేవెళ్ల నవంబర్ 28(ప్రజా జ్యోతి):**

సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీని ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా చేయాలని జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న సామాజిక విద్యా ఉద్యోగ రాజకీయ కుల గణన డాటా ఆన్లైన్ ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్వే చేసిన ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలనుఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు సూపర్వైజర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలన్నారు. కంప్యూటర్ ఆపరేటర్లకు ఏమైనా సమస్యలు అనుమానాలు ఉంటే ఎన్యుమారెటర్లు సూపర్వైజర్లను ఇతర అధికారులను అడిగి తెలుసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విఠలేశ్వర్ జి, సూపర్డెంట్ రవీందర్ పంచాయతీ కార్యదర్శులు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# నేడు దీక్ష దివస్ ను జయప్రదం చేయండి:మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్28:**

నారాయణపేట జిల్లా కొత్తపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో పార్టీ కార్యాలయాల్లో నేడు 29న దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహించబడుతుంది కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు దీక్ష దివస్ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ నెపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు దీక్ష దివస్ కు పిలుపు ఇవ్వగ పార్టీ క్యాడర్ మొత్తం దీక్ష దివస్ లో పాల్గొంటారు.కొత్తపల్లి మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 60 ఎళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏప్రిల్ 27, 2001 నాడు గులాబీ జెండాను ఎగురావేసిన నాయకుడు కెసిఆర్,అనే రాజకీయ మొక్క, నవంబర్ 29,2009న కెసి ఆర్ నిరాహార దీక్ష తెలంగాణ రాష్ట్రానికి మలుపు తిప్పిందని తెలిపారు..దరిమిలా కె సి ఆర్ దీక్ష తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు నాంది పలికిందని,అందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కేంద్రాలలో పార్టీ కార్యాలయాల్లో దీక్ష దివస్ చేయాలని.ముఖ్యంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్నా దీక్ష దివస్ ను కొత్తపల్లి మండల పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

